నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 20 మే 2025 | 14 పేజీలు

# రైతన్న.. జర ఆలోచించన్న...





- పదేపదే పునరావృతం అవుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు పోలీసులు

2లో

**సూర్య, వీణవంక**

ఏ రోడ్డు చూసినా ఆరబోసిన వరి ధాన్యపు కుప్పలే కనిపిస్తున్నాయి. హైవే రోడ్ నుండి గల్లీ రోడ్ల వరకు రాత్రి, పగలు ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. రోడ్ల పై నిర్లక్ష్యంగా వడ్లను ఆరబోస్తుండడం, వడ్ల కుప్పల పై కప్పిన కవర్ లతో రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలతో పాటు ప్రాణాలు పోతున్నాయి. పంటలు చేతికి వచ్చే సమయంలో జిల్లాలో ఎక్కడ చూసినా రహదారులలో ధాన్యపు కుప్పలే కనిపిస్తుంటాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మయిశ్చర్ చూసి కాంట వేస్తుండడంతో వడ్లను ఆరబెట్టడానికి రైతులు తమ పొలాలకు దగ్గరలో ఉన్న రహదారులను ఎంచుకుంటున్నారు. వడ్లను రోడ్డుకు ఇరువైపులా, ఒక క్రమపద్ధతిలో కాకుండా రైతులకు అనువైన ప్రదేశాలలో ఆరబోస్తుండడంతో పాటు కుప్పలపై ఉంచే కవర్ లు గాలికి లేచిపోకుండా పెద్ద పెద్ద రాళ్లను ఉంచడంతో ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

## యుద్ధానికి విరామమే
# తప్ప ముగియలేదు

- ఆపరేషన్ సింధూర్ తో మన సైనిక సత్తా  యావత్ ప్రపంచానికి తెలిసింది
- మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి  సంఘీభావంగా 'తిరంగా ర్యాలీ'
- మోదీ మంత్రివర్గంలో సభ్యుడిగా  కొనసాగడం నా అదృష్టం
- సైన్యం సాహసాలను కళ్లారా చూసే భాగ్యం కలిగింది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి  బండి సంజయ్ కుమార్
- భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశానికి ఆపదొస్తే టెర్రరిస్టుల అంతూ చూసేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించారు.  ఆపరేషన్ సింధూర్ తో మన సైనిక సత్తా యావత్ ప్రపంచానికి తెలిసిందన్నారు. పాకిస్తాన్ ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా(మిగతా 2లో)





## నేటి నుండి పెద్ద హనుమాన్
# జయంతి ఉత్సవాలు

- పెద్దహనుమాన్ జయంతికి ఘనంగా అధికారుల ఏర్పాట్లు..
- మాల స్వాములు భక్తుల కోసం మౌలిక వసతులు పూర్తి....



**సూర్య మల్యాల**

జగిత్యాల జిల్లామల్యాల మండలం ముత్యంపేట కొండగట్టులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు నేటి నుండి 22 వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీకాంత్ రావు తెలిపారు.. పెద్ద హనుమాన్ జయంతి (మిగతా 2లో)



# రైతన్న.. జర ఆలోచించన్న...

**సూర్య, వీణవంక**

**- ప్రతి సీజన్ లో ప్రమాదాలు.....**

**పట్టించుకోని అధికారులు...**

వరి కోతల సమయంలో వడ్లను రోడ్ల పై ఆరబోయడం సర్వసాధారణంగా మారిపోయింది. ఈ నిర్లక్ష్యపు ఆరబోతలతో ప్రతి సీజన్ లో పదుల సంఖ్యలో ప్రమాదాలు గురవుతున్నాయి. ఈ ప్రమాదంలో గాయాల పాలవడమే కాకుండా మృత్యువాత పడుతున్నారు. ఇటీవల మామిడాల పల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మనమ్మ, వల్భాపూర్ గ్రామానికి చెందిన కలువల రాజిరెడ్డి రోడ్డుపై వడ్ల కుప్పల వన్ వే కారణంగా మృతి చెందారు. అలాగే వల్భాపూర్ వద్ద రోడ్డుపై మొక్కజొన్న కుప్పలను ద్విచక్ర వాహనం ఢీకొట్టగా ముగ్గురు గాయపడ్డారు. గ్రామాల్లో వడ్ల కుప్పల వలన జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందారు. ప్రతి మండలంలో ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉంటున్నాయి. జిల్లాలో ఇంతగా ప్రమాదాలు జరుగుతున్న పోలీసు, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరిగినపుడు తూతూ మంత్రంగా చర్యలు తీసుకునే అధికారులు ఆ తర్వాత షరా మామూలుగా తీసుకుంటున్నారు. ఇంతలా ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**- కల్లాల నిర్మాణానికి మంగళం....?**

గతంలో ఉపాధిహామీ నిధులతో పొలాల్లో కల్లాల నిర్మాణానికి నిధులు ఉండేవి. గత ప్రభుత్వంలో కల్లాల నిర్మాణాల నిధులు పక్కదారి పట్టడం, కేంద్ర ప్రభుత్వం కల్లాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో కల్లాల నిర్మాణ పథకం ఆగిపోయింది. దీనితో అన్నదాతలు రోడ్ల పైనే ధాన్యం ఆరబోస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు రైతులకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




**రైతులు రోడ్డుపై ధాన్యం ఆరబోయకండి....**

**- ఎస్ఐ సాయి కృష్ణ**

రైతులు రోడ్లపైన ధాన్యం ఆరబోయవద్దని, రైతులు 24 గంటల్లో సహకరించుకుంటే కేసులు తప్పవని వీణవంక మండల ఎస్ఐ సాయి కృష్ణ హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ప్రమాదాలకు కారణం కావద్దని రైతులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రైతులు రోడ్డుపై దాన్యం ఆరబో యకుండా సహకరించాలని ఆయన కోరారు. రోడ్లపై ధాన్యం నిల్వ చేయడంతో రాత్రివేళల్లో వాహనదారులు అదుపుతప్పి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇప్పటికైనా రైతులు రోడ్లపై ధాన్యం అరబోయకుండా సహకరించాలని కోరారు. ఎవరైనా రైతులు రోడ్లపై దాన్యం ఆరబోస్తే కేసులు పెడతామని హెచ్చరించారు.



# యుద్ధానికి విరామమే తప్ప ముగియలేదు

(మొదటి పేజి తరువాయి)

ఉగ్రవాద శిబిరాలను ముట్టుపెట్టిన ఘనత మన సైనికులదేనని కొనియాడారు. నరేంద్ర మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావంగా దేశవ్యాప్తంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ లోని గీతాభవన్ చౌరస్తా నుండి రాంనగర్ చౌరస్తా నుండి 'తిరంగా ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు జాతీయ జెండాను చేతబట్టి ఈ ర్యాలీకి తరలివచ్చి ప్రధాని మోదీ నాయకత్వానికి, భారత సైన్యానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పహల్గాంలో అమాయక హిందువులపైన, ప్రజలపైన ఉగ్రవాదులు జరిపిన దాడి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాలతో భారత సైనికులు పాకిస్తాన్ లోని టెర్రరిస్టుల శిబిరాలను ధ్వంసం చేశారు. మోదీకి, సైన్యానికి సంఘీభావం తెలుపుతూ దేశవ్యాప్తంగా 'తిరంగా ర్యాలీ' నిర్వహిస్తున్నాం. అందులో భాగంగానే కరీంనగర్ లో నిర్వహించిన ర్యాలీకి భారీ ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు అని అన్నారు. పాకిస్తాన్ సామాన్య ప్రజల ప్రాణాలకు నష్టం లేకుండా ఆ దేశంలోకి వెళ్లి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన తీరు అమోఘం. దాదాపు 100 మంది టెర్రరిస్టులను మట్టుబెట్టిన ఘనత సైనికులదే. మోదీ నాయకత్వ పటిమను చూసి యావత్ ప్రపంచమంతా శెభాష్ అంటోంది. కరోనా, ఆపరేషన్ సింధూర్ వంటి క్లిష్ట సమయాల్లో మన దేశానికి ఏది మంచిదో, ఎప్పుడు ఏం చేయాలో ఆచరిస్తూ టాప్ 5 దేశాల సరసన భారత్ ను నిలిపిన నేత మోదీ...అంతటి గొప్ప నాయకుడు మా ఇంట్లో, మా ఊర్లో పుడితే బాగుండేదని భావిస్తున్నారంటే ఆయనపట్ల ఎంత అభిమానముందో అర్ధం చేసుకోవచ్చు అని అన్నారు.మతం పేరు అడిగి ప్రజలను చంపడం దుర్మార్గం. పెహల్గామ్ ఉగ్రదాడి మానవత్వానికే మాయని మచ్చగా నిలిచింది. పిల్లల ముందు తండ్రిని, భార్యల ముందు భర్తను, ప్యాంటు విప్పి కాల్చి చంపాలని ఏ మతం చెప్పింది?ఉగ్రవాదుల అరాచకాలకు అంతులేకుండా పోతోంది. 2005, 2006లో ముంబై లోకల్ ట్రైన్లలో బాంబుపేలుళు, ముంబయి పేలుళ్లు, కోయంబత్తూరు, జామా మసీదు పేలుళ్లు... హైదరాబాద్ లో గోకుల్ చాట్, లుంబినీపార్కు, దిల్ సుఖ్ నగర్, మక్కా మసీదు పేలుళ్లు ఇంకా గుర్తుకొస్తున్నయ్ అని అన్నారు.దేశంలో అల్లర్లు సృష్టించి అల్లకల్లోలం చేయాలని కుట్ర చేసింది. అందుకే మోదీ నాయకత్వంలో మన సైన్యం 'యురి'లో మన సైనికులపై దాడి చేస్తే %భాఖ% వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసినం.. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా జైషే మహమ్మద్ హెడ్క్వార్టర్స్ పై సర్జికల్ స్ట్రయిక్స్.... ఏప్రిల్ 22న పెహల్గామ్ లో ఉగ్రవాద ఘటనకు ప్రతీకారమే ఆపరేషన్ సింధూర్... 23 నిమిషాల్లోనూ పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద శిబిరాల ధ్వంసం.... 100దాకా ఉగ్రవాదుల హతం... యుద్ధానికి విరామమే తప్ప ముగిసినట్లు కాదు.. దేశానికి టెర్రరిస్టులవల్ల ఎప్పుడు ముప్పు వాటిల్లినా వాళ్ల అంతు చూస్తాం అని అన్నారు.ఆపరేషన్ సింధూర్" పేరుతో అద్భుతమైన సేవలందించిన మన భారత సైనికుల ధైర్యసాహసాలను గుర్తు చేస్తూ నిర్వహిస్తున్న ఈ "తిరంగా యాత్ర... మద్దతిస్తున్న సమస్త ప్రజానీకానికి శతకోటి వందనాలు. నరేంద్రమోదీ మంత్రివర్గంలో సభ్యుడిగా ఉంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగడం నా అదృష్టం. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా కంట్రోల్ రూం బాధ్యతలు నిర్వర్తిస్తూ భారత సైనికుల ధైర్యసాహసాలను కళ్లారా చూసే అదృష్టం నాకు కలిగింది. మన భారత సైనికులను చూసి గర్విస్తున్నా అని అన్నారు.

# భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ ముఖరం పుర లోని భవిత సెంటర్ ను సోమవారం సందర్శించారు. ఇక్కడ పెయింటింగ్ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పిల్లలను ఆకట్టుకునేలా పెయింటింగ్ పనులు చేపట్టాలని అన్నారు. సెంటర్ చుట్టూ పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలని, పిల్లలు ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. జిల్లా లోని హుజురాబాద్, చొప్పదండి, మానకొండూర్, తిమ్మాపూర్ భవిత కేంద్రాల్లోనూ ఇదే విధంగా పెయింటింగ్ పనులను చేయించాలని అన్నారు. భవిత సెంటర్లలో వాల్ పెయింటింగ్స్, ప్లే వే మెటీరియల్ ఏర్పాటు చేయడంతో పాటు చదువుకోవడానికి, ఆటలాడుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. భవిత సెంటర్ల ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి జూన్ 1 నుండి అందుబాటులోకి



తీసుకురావాలని అన్నారు. దివ్యాంగ విద్యార్థులను ఈ కేంద్రాల్లో చేర్పించి వారి మనోవికాస అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడిఓ కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# నేటి నుండి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

(మొదటి పేజి తరువాయి)

ఉత్సవాలను పురస్కరించుకొని మాల స్వాములు లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.. అంజన్న స్వాములు కాలినడకన కొండగట్టుకు చేరుకునేందుకు జగిత్యాల రోడ్డు నుండి గుట్ట పైకి ఒక దారి దొంగల మర్రి నాచుపల్లి జేఎన్టీయూ మీదుగా మరొక రహదారిపై కానీ నడకతో పాటు వాహనాలు వచ్చేందుకు రహదారి వెంట మంచి నీటి వసతులను ఏర్పాటు చేశారు. రెండు రహదారుల గుండా భక్తులు స్వాముల దర్శనం కోసం వచ్చే వారికి ఆలయ స్వాగత తోరణాలు దర్శనమిస్తున్నాయి. అంజన్న దర్శనం కోసం వచ్చే భక్తులు స్వాముల కోసం దర్శించుకునేందుకు ప్రస్తుతం ఎండలు మండిపోతున్నందున క్యూ పద్ధతిలో నిలుచునే స్థలంలో తడక పందిళ్లతో చలువ పందిర్లు వేశారు. లడ్డు ప్రసాదం కోసం ప్రత్యేకంగా ఏడు కౌంటర్లు కేశఖండన ప్రత్యేక దర్శనం టికెట్ కోసం 10 కౌంటర్ ఏర్పాటు చేశారుభక్తుల సౌకర్యార్థం మంచినీటి వసతి కోనేరులో స్నానం చేసుకునేందుకు నీటితో నింపారు.. తాత్కాలిక మరుగుదొడ్లను సైతం ఏర్పాటు చేశారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు నాలుగు లక్షల లడ్డు ప్రసాదాలను ఏర్పాట్లు చేశారు.. కొండగట్టులో హనుమాన్ జయంతి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశారు. నాచుపల్లి నుండి మాత్రమే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వాహనాల పార్కింగ్ జేఎన్టీయూ సమీపంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు.. ఆర్జిత సేవలు రద్దు.... కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 20నుండి 23 వరకు ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.తిరిగి 24న పునర్దర్శనం ఉంటుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీకాంత్ రావు తెలిపారు

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- మొత్తం 120 దరఖాస్తుల స్వీకరణ**

**- ఎస్ హెచ్ జీ ఎరువుల దుకాణాలకు ఈ పాస్ మిషన్ల పంపిణీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 54, సిరిసిల్ల మున్సిపల్ 11, డి ఆర్ డి ఓకు 7,జిల్లా ఉపాధి కల్పన అధికారికి 6, హౌసింగ్ కు 5, ఎస్ డి సి కి 4, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాధికారికి మూడు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ అండ్ ఆర్, డీసీఎస్ఓ, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా వైద్యాధికారికి రెండు చొప్పున, ఆయా శాఖలకు కలిపి మొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి.

**-ఎస్ హెచ్ జీ ఎరువుల దుకాణాలకు ఈ పాస్ మిషన్లు అందించిన కలెక్టర్**

జిల్లాలోని ఐదు మహిళా సంఘాల ఎరువుల దుకాణాలకు ఈ పాస్ మిషన్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని పలు మహిళా సంఘాల బాధ్యులకు ఇటీవల పురుగు మందులు, ఎరువుల దుకాణాల పత్రాలు అందజేయగా, సోమవారం మహాలక్ష్మి గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు ( పెద్దూర్), శ్రీ ధనలక్ష్మి మండల సమాఖ్య ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు వేములవాడ, శివరామ్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు వేములవాడ మండలం బొల్లారం, విలాసాగర్ గ్రామైక్య సంఘం ఫెర్టిలైజర్స్ అండ్ విత్తనాలు బోయినపల్లి, వెన్నెల గ్రామ సమాఖ్య సంఘం రుద్రంగి వారికి యంత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో మినీ సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో మే 22 నుంచి మే 29,2025 వరకు ఇంటర్ తియరీ పరీక్షలు, జూన్ 03 నుండి 12 వరకు (ప్రాక్టికల్) ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తామని, దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఉ.9.00 నుండి మ.12.00 వరకు రెండవ సంవత్సరం మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షలు జరుగుతాయని, మొదటి సం.2385 రెండవ సం.1478 మొత్తం 3863 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందుకుగాను 13 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు.



ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రం వద్ద ఏ.ఎన్.ఎం స్థాయిలో వైద్య సిబ్బంది, ఓ.అర్.ఎస్. ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్న పత్రాలను నిల్వ జేయుటకు పోలిస్ స్టేషనలో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలకు పోలిసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని,పరీక్ష కేంద్రాల వద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు.జిల్లాలో పరీక్షలు నిర్వహించే పరీక్షలకు ప్రశ్న పత్రాలను పోలిసు వారి బందోబస్తు వుంచి తీసుకొని వెళ్లాలని, జిల్లాలోని రెవెన్యూ శాఖ నుండి పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరుపై నిఘా వుంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు, ఫ్యాన్లు, లైట్లు సరి అయిన విదంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు.అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వరావు,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, విద్యా, వైద్య, ఫైర్, ఆర్.టి.సి, పోస్టల్ శాఖల అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అపన్నహస్తం కోసం ఎదురుచూపు

**- రెండు కిడ్నీలు చెడిపోయి దీనస్థితిలో పేద మహిళ**
**- చికిత్స కోసం రూ.15లక్షలు అత్యవసరం**
**- సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకోలు**

**సూర్య కోనరావుపేట**

నిరుపేద కుటుంబానికి చెందిన ఓ మహిళ రెండు కిడ్నీలు చెడిపోయి దిక్కుతోచని స్థితిలో పడింది. చికిత్స చేయించుకోనేందుకు చేతిలో చిల్లిగవ్వ లేక కంటతడి పెడుతుంది.దాతలు ముందుకు సాయం చేయాలని వేడుకుంటుంది. బాధితురాలి వివరాలు ఇలా ఉన్నాయి. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఊరడి పద్మ (38) అనే మహిళ గత కొన్ని సంవత్సరాల నుండి ఆనారోగ్యం సమస్యతో బాధపడుతుంది. ఆరోగ్యం బాగులేని ప్రతిసారి వేములవాడ, కరీంనగర్ దవాఖనలకు వెళ్లి చికిత్స చేయించుకున్న ఆరోగ్యం కుదుటపడలేదు. ఇటీవల ఓ ప్రైవేటు దవాఖనలో చికిత్స కోసం వెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షలు చేసి కిడ్నీలు చెడిపోయాయని నిర్ధారించారు. వెంటనే మెరగైన వైద్యం కోసం హైదరబాద్ వెళ్లాలని సూచించారు. కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖనకు తరలించారు. పరీక్షించిన వైద్యులు రెండు కిడ్నీలు చెడిపోయాయని కనీసం ఒక కిడ్నీ మార్పిడి చేయాలని లేదంటే ప్రాణానికే ప్రమాదమని తెల్చిచెప్పారు. వైద్యం చేయడానికి సుమారు రూ.15లక్షలు అత్యవసరమని చెప్పడంతో చేతిలో డబ్బులు లేక వైద్యం చేయించుకోలేని దీనస్థితిలో ఉండిపోయింది. దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సాయం అందించి పద్మకు ప్రాణబిక్ష పెట్టాలని భర్త గంగరాజు, పిల్లలు పూజిత, రేఖ, జశ్వంత్ వేడుకుంటున్నారు.



సాయం కోసం సంప్రదించాల్సిన వివరాలు: బ్యాంక్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్రాంచ్: వేములవాడ, ఖాతాదారు పేరు: ఊరడి పద్మ, బ్యాంక్ ఖాతా నెంబర్: 75660100000538, ఐఎఫ్‌సీకోడ్: BARB0VJVEMU, ఫోన్ ఫే, గూగుల్ ఫే నెంబర్:9032496414 (కంటె లక్ష్మి).

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని తహసిల్దార్‌కు వినతి

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం తహసిల్దార్ కార్యలయంలో ప్రజావాణిలో తహసిల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద´ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలో బస్ స్టాండ్ ప్రాంతంలో సర్వే నెంబర్ 428/2, 428/3, 428/4 మూడు సర్వే నెంబర్లలోని ఎకరాం ముప్పై రెండు (1-32) గుంటలు గల ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమి లో ప్రైవేట్ వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని గ్రామానికి చెందిన పిట్టల నరేష్ గతంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారన్నారు. అట్టి పిల్ ను హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు జడ్జి రాజన్న సిరిసిల్ల జిల్లా డీపీఓను అట్టి భూమికి సంబంధించి సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారీ చేశారు. డిపిఓ విచారణలు భాగంగా సర్వే నిర్వహించి ఎకరాం ముప్పై రెండు గుంటలు గల ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ అట్టి భూమిలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించలేదన్నారు. అట్టి ప్రభుత్వ భూమి చుట్టు హద్దు కంచె లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయలని గతంలో ఉన్న తహసిల్దార్‌కు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, కానీ అప్పటి తహసిల్దార్ నిర్లక్ష్యం వహించి అట్టి భూమికి కంచె ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అన్యక్రాంతం అయిన ప్రభుత్వ భూమిని పరిరక్షించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకొని యెడల ఉన్నత న్యాయస్థానానికి వెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు గంగం మహేష్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, దుబ్బ రవి, దయ్యాల నారాయణ, గొల్లెం నర్సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో నీటి కట కట...

**- తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన**


**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో 6,7,8 వార్డులలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఆ కాలని వాసులు సోమవారం నిరసన చేపట్టారు. మహిళలు ఖాళీ బిందెలు బకెట్లతో కాలనీలో నల్లా దగ్గర నిరసన తెలిపారు. 20 రోజుల క్రితం రెండు బోర్లు కాలిపోయయని ఇప్పటి వరకు మరమ్మతులు చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు ఒకటి రెండు బిందెలు మాత్రమే వస్తున్నాయని వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని,బోర్ల రిపేర్లు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని మమ్మల్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారని కాలనీవాసులు మండిపడ్డారు. ఇకనైనా స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో బొంగు లక్ష్మి, పిట్ల భారతమ్మ, వడ్ల భారతమ్మ, ధ్యనబోయిన నరసవ్వ, బొంగులత నీలిమ, నాగలక్ష్మి నరసవ్వ,బుధవ్వ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ రూరల్ మండలం పాజుల్ నగర్ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మడేలేశ్వర్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిన న్యాయమూర్తి

**- నార్మల్ డెలివరీతో బిడ్డకు జన్మ**

**సూర్య, వేములవాడ**



వేములవాడ గవర్నమెంట్ హాస్పిటల్లో 2వ సారి నార్మల్ డెలివరీ ద్వారా కుమారుడుకి జన్మనిచ్చిన గౌరవ వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి. మొదటి సారిగా వేములవాడ సివిల్ హిస్పిటల్‌లో కూతురికి నార్మల్ డెలివరీ ద్వారా జన్మనిచ్చింది, మళ్ళీ అదే హాస్పిటల్‌లో 2వ సారి కుమారుడికి జన్మనిచ్చి మహిళా లోకానికి ఆదర్శంగా న్యాయమూర్తి నిలిచారు. ఈ సందర్భంగా సీనియర్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

## బోయినపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పాశం అనిల్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా సోమవారం బాధ్యతలు తీసుకున్న పాశం అనిల్. అనంతపల్లిలో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అనిల్ సోమవారం బోయినపల్లి గ్రామ కార్యదర్శిగా బదిలీ చేసినట్లు తెలిపారు. బాధ్యతలు తీసుకోన్న ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కొడిమ్యాల మండలంలో

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కందుల రమణారెడ్డి (రిటైడ్ ఆర్మీ జవాన్) కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఎడెల్లి పర్శరాములు, నారాయణ, రాజిరెడ్డి,బాపురెడ్డి,మల్లయ్య,సంజల్, సత్యం, అజయ్, నరేష్,లు తాజా మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పుట్టిన బిఆర్ఎస్ పార్టీయే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదేనని, మళ్ళీ కేసీఆర్‌యే ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. బిఆర్ఎస్ సర్కారు గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమం అభివృద్ధి ప్రతి గ్రామంలో గుర్తు చేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాల్లు, దావా వసంత, తుల ఉమా, కొడిమ్యాల, మల్యాల మాజీ జడ్పిటిసిలు పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, కొండపల్కల రామ్మోహన్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని pacs చైర్మన్లు బోయినపల్లి మధుసూదన్ రావు, ఆయిల్నేని సాగర్ రావు, దూలం బాలగౌడ్, పోలు రాజేందర్, విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ జావా మధుసూదన్ రెడ్డి, నాయకులు చిలుక రవీందర్, నాగి శేఖర్, కొంకటి శేఖర్, కొత్తూరి స్వామి, బండపల్లి అంజన్ కుమార్, కాయిత రాజు,లింగాగౌడ్, రమేష్ గౌడ్, ఏగుర్ల తిరుపతి గరిగంటి మల్లేశం బొడ్డురమేష్, నరేష్,రొడ్డ శరత్, చిర్ర సుధాకర్, సురభి సాగర్ రావు, పోచయ్య, దేవయ్య, మల్లయ్య, లక్ష్మణ్, చంద్రశేఖర్,రాకేష్, సల్మాన్, చందు, గంగ రాజం, శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

**- జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్**

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు. శనివారం రోజున కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలోగల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్ మరియు వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ప్రవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని, ప్రవేట్ స్కూల్ బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని, ప్రవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్, ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు.స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువ పత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ గిరీష్,వజ్ర,రవాణా శాఖ సిబ్బంది,వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వినోద్ కుమార్ ప్రత్యేక పూజలు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం మాజీ ఎంపీ వినోద్ కుమార్ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్‌లు తుల ఉమా, దావా వసంత, మాజీ జెడ్పిటిసి రామ్మోహన్రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, పోతారం, నూకపల్లి, జిగేల్ వెంట చైర్మెన్‌లు సాగర్ రావు, మధుసూదన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు ఎండి అజార్, కొంక నర్సయ్య, మిట్టపల్లి దశరథం, బెజ్జంకి చిన్న దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

- **అలయంలో హరహరమహదేవుని పున:ప్రతిష్ఠ**
- **యజ్ఞ పుర్ణహూతి చేసిన అర్చకులు**
- **అలయకమిటి అధ్వర్యంలో అన్నప్రసాదం**
- **ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు**

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతి పురాతన హరహర మహదేవుని అలయంలో సోమవారం శివపార్వతుల కళ్యణం చౌట్‌పల్లి వాస్తువులు కప్పగంతుల గంగప్రసాద్ దిక్షిత్ కరకమమలచే ఘణంగా జరిగింది. పాలరేవు గోదావరి నది తిరంలోని మహదేవుని అలయం అలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అలయ గర్భగుడి ముందు నుతన మండపం, అలయంలో అన్నపుర్ణ దేవి మాత నుతన విగ్రహం, ఎకశిల ద్వజస్థంబ పున ప్రతిష్ట కార్యక్రమాలు అడంబరంగా నిర్వహించారు. ఆలయప్రాగణంలో యజ్ఞ పుర్ణహూతి చేశారు. అనతరం స్వామి వారి మండపంలో కళ్యాణ నిర్వహించారు. అలయ కమిటి అధ్వర్యంలో అన్నప్రసాధ వితరణ జరిగింది. భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, గణేష్ శర్మ,అలయ అభివృద్ధి దాతలు, దేవలయ కమిటీ, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిలుగు విత్తనాల పంపిణీ

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని డీసిఎంఎస్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో సబ్సిడీ ద్వారా వచ్చిన జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు.వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు తీసుకువచ్చి సబ్సిడీపై జీలుగు విత్తనాలు తీసుకోగలరని అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్, ఫామీన, శ్రీహర, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 43 ధరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 43 పిర్యాదులు, వినతులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. వీటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు సహకరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈ నెల 22 నుండి 28 వరకు జరుగనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. ఇంటర్ నోడల్ అధికారి నారాయణ అభ్యర్థన మేరకు సోమవారం తన కార్యాలయంలో అధికారులతో సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ ప్రసారం చేయాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో అనారోగ్యానికి గురైతే వారికి చికిత్స అందించాలన్నారు. ఫైర్ సిబ్బంది ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా బస్సులను నడపాలని ఆదేశించారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**సూర్య పెగడపల్లి**



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు తొలగిస్తుండగా విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల రాజేందర్ రెడ్డి (49) అనే రైతు సోమవారం వ్యవసాయ పొలాలకు కరెంట్ అందించే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడంతో పలువురు రైతులతో వాటిని తొలగించే క్రమంలో 12 కె.వి వైర్ నుంచి కరెంట్ విద్యుత్ ప్రవహించి షాక్ తగలడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం జగిత్యాల తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెగడపల్లి పోలీసులు తెలిపారు.

## కార్మికులకు దుస్తుల పంపిణీ...

**సూర్య మెట్‌పల్లి**



వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ, దాడువాయి, చాట కార్మికులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆద్వర్యంలో చైర్మన్ కూన గోవర్ధన్ సోమవారం నూతన దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా దుస్తులు అందజేస్తామని. కార్మికులు ఎండకు నీరసించి పోకుండా ప్రతి రోజూ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి, పాలకవర్గ సభ్యులు అందే భవిత రాణి,పుల్లూరి నవీన్,సంగు గంగాధర్, పుల్ల శేఖర్ గౌడ్, పిడుగు అమృత లాల్, అనిరెడ్డి రాజశేఖర్,గూగ్లవత్ ప్రభాకర్,మానాల లింగారెడ్డి, ఆపరేటర్ సతీష్,హమాలీ, చాటా, దడ్వాయి కార్మికులు పాల్గొన్నారు.

# మే 22 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుండి మే 28 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు.ఈ



పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2538 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు .ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో పెసర,జీలుగు, విత్తనాలు

**- సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతులకు వానకాల పంట సాగుకు పచ్చి రొట్టె, పెసర, జీలుగు, విత్తనాలు కాల్వ శ్రీరాంపూర్ సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి లు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వానకాల సాగుకు గాను పచ్చి రొట్టె, జీలుగు ,పెసర విత్తనాల బస్తాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య లు హాజరై



రైతులకు విత్తనాల బస్తాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాల పంటకు సాగుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ చేస్తుందన్నారు. పచ్చి రొట్టె విత్తనాలు 30 కిలోల బస్తాకు 2,137, జనుము 40 కిలోల బస్తాకు 2,510, నాలుగు కిలోల పెసర్ల బస్తాకు 600 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తుందన్నారు.పచ్చి రొట్టె, జీలుగు, పెసర్లు విత్తనాలు కావాల్సిన రైతులు తమ వ్యవసాయ భూమి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డుల జిరాక్స్ తీసుకుని రావాలన్నారు. జీలుగు వాడడం వల్ల భూమి సారవంతంగా తయారై సాగు చేసే పంట ఏపుగా నాణ్యతగా వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడీ సంధ్య వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సీఈఓ కొల్లేటి శ్రీనివాస్, డైరెక్టర్లు జంగా శ్రీనివాస్ రెడ్డి, మేకల శ్రీనివాస్, ద్యాగేటి రామచంద్రం. నాయకులు సుముఖం సత్యనారాయణ రెడ్డి, మల్లయ్య, వీరగోని రాజయ్య, అక్కల బాపన్న, సిబ్బంది ముస్కు రాజు, యాట శ్రావణ్ కుమార్, అరెల్లి శ్రీనివాస్, ఎర్రబాటి రవి, పైడిపల్లి ఆశ, తాండ్ర జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి ఈ ఓ కొల్లేటి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈవో గా పనిచేస్తున్న కొల్లేటి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామీడి తిరుపతిరెడ్డి లు హాజరై మాట్లాడుతూ సీఈవో కొల్లేటి శ్రీనివాస్ సేవలు మండల రైతులు మర్చిపోలేరన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రుణమాఫీ, పంట రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర అంశాలపై ముఖ్య భూమిక పోషిస్తూ సేవలు అందిస్తున్న సీఈవో కొల్లేటి శ్రీనివాస్ ను అభినందించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడీ సంధ్య వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, సీఈఓ కొల్లేటి శ్రీనివాస్, డైరెక్టర్లు జంగా శ్రీనివాస్ రెడ్డి, మేకల శ్రీనివాస్, ద్యాగేటి రామచంద్రం. నాయకులు సుముఖం సత్యనారాయణ రెడ్డి, బక్కల రామన్న,మల్లయ్య, వీరగోని రాజయ్య, అక్కల బాపన్న, సిబ్బంది ముస్కు రాజు, యాట శ్రావణ్ కుమార్, అరెల్లి శ్రీనివాస్, ఎర్రబాటి రవి, పైడిపల్లి ఆశ, తాండ్ర జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ దాతలకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దమ్మ తల్లి విగ్రహం తో పుస్తెలతాడు మట్టెలు అందజేసిన విగ్రహ దాతలు పిల్లి శంకర్ జయశ్రీ దంపతులను సోమవారం పెద్దమ్మ గుడి ఆలయంలో ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్టించిన పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని పిల్లి పల్లెకు చెందిన హైదరాబాద్ లో నివాసముండే పిల్లి శంకర్- జయశ్రీ దంపతులు మరియు చిదురాల రాకేష్- పావని దంపతులు అందజేశారు. 1,10,000ఒక లక్ష పదివేల రూపాయలతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారు. మరో 50 వేల రూపాయల తో అమ్మవారి బంగారి పుస్తెలు మట్టెలు చేయించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కన్న ఊరు పై మమకారంతో తమ కుల బాంధవులైన ముదిరాజులు పెద్దమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టి తన వంతుగా సహాయం చేయాలని కోరగా తాను పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని మరియు పుస్తెలతాడు మట్టెలు ఇచ్చేందుకు ముందుకు వచ్చానని ఇచ్చిన మాట ప్రకారం పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని అందజేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో పిల్లి శేఖర్, పిల్లి రాజు, పిట్టల తిరుపతి, పిల్లి మల్లయ్య, ఊదరికంకయ్య చొప్పరి సది, మబ్బు సదయ్య, మబ్బు శంకరి, పిట్టల బాలు, పిల్లి ఓదేలు, ఈర్ల రాజలింగు, రాచకొండ శ్యామ్ ,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కుటుంబాలకు న్యాయం చేయాలి

**- మాజీ మంత్రి కొప్పుల**

**సూర్య ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లో బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం విష ఆహారం తిని అస్వస్థకు గురై దాదాపు 100 పైచిలు కు గొర్రెలు చని పోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం బొమ్మరెడ్డి పల్లి గ్రామానికి వచ్చి గొర్రెల కాపరి కుటుంబలను కలిసి ఓదార్చి, మనోధైర్యాన్ని ఇచ్చారు.అనంతరం జిల్లా పశువైద్యాధికారి మండల పశువైద్యాధికారులతో జరిగిన సంఘటన పై మాట్లాడి ఆరాతీసారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గొర్రెలకు సంబంధించిన ప్రత్యేక స్కీం రాష్ట్ర ప్రభుత్వం లో లేదు కాబట్టి కలెక్టర్ పూర్తి బాధ్యతలు తీసుకుని, కలెక్టర్ ఫండ్ నుంచి ప్రత్యేకంగా నిధులు అందించి ఈ యాదవ కుటుంబాలకు న్యాయం చేయాలనీ అయన కోరారు.కలెక్టర్ వారి ప్రత్యేక నిధి నుండి కేటాయిస్తేనే న్యాయం జరుగుతుందని తెలిపారు.ఆయన వెంట మేడారం సింగిల్విండో చైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు రచూరి శ్రీధర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుర్రం మోహన్ రెడ్డి పార్టీ గ్రామ శాక అధ్యక్షులు మైపాల్ రెడ్డి మాజీ ఎం పి టీ సి లు మిట్ట తిరుపతి వేణుగోపాల్ రెడ్డి దాడి సదయ్య మాజీ సర్పంచ్ ఎగ్గేల స్వామి ఆవుల లత పాక వెంకటేష్ ఐతే వెంకట్ స్వామి ఆవుల వేణు ఆవుల శ్రీనివాస్ మల్లేష్ నాయక్ తది తరులు పాల్గొన్నారు.



## భక్తి భావంతో హనుమాన్ శోభయాత్ర

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం తో పాటు, గ్రామపంచాయతీ పరిధి లోని ఊషన్నపల్లి లో హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో శోభాయా త్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా హనుమాన్ చిత్రపటంతో పురవీధుల గుండా ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో, భజన సంకీర్తనలతో, డీజే ఆటపాటలతో శోభాయాత్ర శోభాయమానంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులతో స్వామివారిని దర్శించుకుని కృపకు పాత్రులు అయ్యారు. హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షపరులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓపెన్ వన్డే చదరంగం పోటీలో విశాల్ ప్రతిభ

**సూర్య ఎలిగేడు**




మే నెలలో 18 వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా గొలగమూడి లోని ఫన్ పార్క్ కన్వెన్షన్ లో జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ ఒక రోజు చదరంగం పోటీలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ చదరంగం పోటీలో పాల్గొని ప్రతిభ చాటారు. ప్రతిభ కనబరిచిన విశాల్ కు ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. సుమన్ ఫన్ పార్క్ ఎం డి పొత్తూరి సాయి చేతుల మీదుగా నగదు బహుమతి షీల్డ్ తో పాటు సర్టిఫికేట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంయుక్త, ఎం డి గోపినాథ్, డాక్టర్ మదు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల' కుటుంబాన్ని విమర్శించే స్థాయి 'పుట్ట' కు లేదు

**-దళితుల గురించి మాట్లాడే అర్హత లేదు -పుట్ట పై కాంగ్రెస్ నాయకుల ఫైర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత 'దుద్దిళ్ల' కుటుంబాన్ని విమర్శించే స్థాయి 'పుట్ట.మధు' కు లేదని మంథని అసెంబ్లీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బర్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్‌లు ఆరోపించారు. రామగిరి మండలం స్థానిక శ్రీపాద భవన్ ఐ.ఎన్.టీ. యూ.సీ ఆఫీస్ లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆరోపించారు. మంథని కేంద్రంలో కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధు సరస్వతీ పుష్కరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రోటోకాల్ విషయమై ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత దుద్దిల్ల శ్రీధర్ బాబు పై, రాష్ట్ర ప్రభుత్వంలో ఐఏఎస్ స్థాయిలో ఉన్నత అధికారంలో ఉన్న నిజాయితీ గల అధికారి శైలజ రామయ్య పై లేనిపోని అసత్య ఆరోపణలు అర్థంలేని నిరాధారమైన ఆరోపణలు చేసిన పుట్ట మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలు మంథని నియోజకవర్గంలోని కాలేశ్వరం లో నిరంతరం కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నిజాయితీగా పనిచేస్తున్న శ్రీధర్ బాబు, వారి సతీమణి దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య పై అవాక్కులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరి



ంచారు. శ్రీధర్ బాబు గారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఎంపీ ఫోటో ఉంది నీకు కళ్ళు కనబడకపోతే వస్తే చూపిస్తాం ఎక్కడో కాడ ఫోటో మిస్ అయితే దాన్ని రాజకీయం చేయడం కొంతమంది మూర?త్వానికి నిదర్శనమన్నారు. అలా జరిగితే ఆలయ కమిటీ వాళ్ళు దేవాలయ కమిటీ వాళ్ళు వాళ్ళ పై చర్య తీసుకుంటారు దానికి నీకేం సంబంధమని ప్రశ్నించారు. ఎన్నడూ లేని విధంగా ఎంపీ వంశీ కి సపోర్ట్ చేస్తున్నట్లు నటిస్తూ శ్రీధర్ బాబును, వారి సతీమణి నిజాయితీగల ప్రభుత్వ అధికారి శైలజ రామయ్య, శ్రీధర్ బాబు కుటుంబాన్ని పై నిందలు వేస్తే తరిమి తరిమి కొడతామన్నారు. వంశీ గెలుపులో నీ పాత్ర ఏమైనా ఉందా ఆయన ఓడిపోవాలని ప్రచారం చేసిన నువ్వు ఆయనకు మద్దతు తెలపడం జనం చూస్తే నవ్వుకుంటున్నారు ఎంపీ వాళ్ళ నాన్న వివేక్ వెంకటస్వామి గారికి కు మీ పార్టీలో ఉన్నప్పుడు ఎంపీ టికెట్ రాకుండా అడ్డుపడి టికెట్ రాలేదని సంతోషంతో బాంబులు పేలిచిన చరిత్ర నీది కాదా అన్నారు. అప్పుడు నీకు ఎస్సీ అనే వాదం గుర్తుకు రాలేదా మరి వంశీకి మద్దతు తెలపడం వెనుక ఈ చీకటి ఒప్పందం ఏముందో బయట చెప్పాలని లేకపోతే ప్రజలు ఊరుకోరని అన్నారు.

వంశీకృష్ణ గెలుపులో శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు రాత్రి,పగలు,ఎండ,వాన లేకుండా కూడా ప్రచారం నిర్వహించి వంశీ వాళ్ళ నాన్న పెద్దనాన్న వాళ్ళ నియోజకవర్గాలు కలిపితే వచ్చిన వంశీ మెజార్టీ 20,000 అయితే ఒక మంథని నియోజకవర్గంలో ఒక దళిత ఎంపీ గడ్డం వంశీకి ఇచ్చిన మెజారిటీ 54 వేల మెజార్టీని అన్నారు. హయాంలో రాజ్యాంగం వ్యవస్థను నిర్వీర్యం చేసిన నువ్వు ఒక దళిత బిడ్డ అయిన మంథని మధుకర్, ఒక జాడి కవిరాజు, శీలం రంగయ్య, మల్లారం మల్లయ్య, ఓ గట్టు వామన్ రావు దంపతులు ఇలా చెప్పుకుంటూ పోతే రాజ్యాంగాన్ని ఎలా నడిపించావో నీ హయాంలో ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ, ముత్యాల శ్రీనివాస్, రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్, మాజీ ఎంపిటిసిలు కొప్పుల గణపతి, తీగల సమ్మయ్య, జిల్లా గ్రంథాలయం కమిటీ మెంబర్ మాజీ ఇజ్జగిరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దార్థి బుచ్చయ్య, వనం రామచంద్రరావు, ఉడత శంకర్ యాదవ్, వేగోళపు శ్రీనివాస్, అట్ట తిరుపతిరెడ్డి, పీవీ గౌడ్,తాటి సతీష్, గుగులోతుల ప్రవీణ్, మాజీ ఎంపిటిసి చందు, పెట్రోల్ బంక్ మల్లేష్, పన్నూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,కాసారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరవేన శీను, తాటి సతీష్, నాయకులు తొగరి లింగయ్య, తాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించడంను ఖండిస్తున్నాము

**- మండల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు**

**సూర్య ధర్మారం**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియోజక వర్గంలో ఏలాంటి అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించడాన్ని ధర్మారం బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పై విసిరిన సవాలను స్వీకరిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ చర్చకు సిద్ధం అని వారు అన్నారు. సోమవారం ధర్మారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో నాయకులు మాట్లాడుతూనిన్న ధర్మారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ పెట్టి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ గత



ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ గారు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించడాన్ని ఖండిస్తున్నామని, అభివృద్ధిపై విసిరిన సవాలను స్వీకరిస్తూ చర్చకు సిద్ధమనీ, రేపు 20-5-2025 మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ చర్చకు రావాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తెలిపారు,నియోజక వర్గం లో ఏ గ్రామానికి వెళ్లిన అభివృద్ధి చేసిన మార్క్ కనిపిస్తుందని వరన్నారు.ఈ కార్యక్రమంలో మేడారం ఫ్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు రచూరి శ్రీధర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుర్రం మోహన్ రెడ్డి రామారావు మాజీ ఎంపీటీ సి లు మిట్ట తిరుపతి తుమ్మల రాంబాబు దాడి సదయ్య వేణుగోపాల్ రెడ్డి నాయకులు పాక వెంకటేశం ఎగ్గెల స్వామి కాంపెల్లి చెంద్రశేఖర్ ఆవుల లత కనకలక్ష్మి ఆవుల వేణు ఆవుల శ్రీనివాస్ నాదెం శ్రీనివాస్ దేవి నళినికాంత్ మాధవరావు దేవి వంశీ కార్యకర్తలు పాల్గొన్నారు,

# నేడు జిల్లాలో పర్యటించనున్న ఇద్దరు మంత్రులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నేడు పెద్దపెల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. ఎలిగేడు మండలంలోని ముప్పిరి తోట గ్రామంలో మంగళవారం నిర్వహించే భూభారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పాల్గొననున్నారు. మంగళ వారం మధ్యాహ్నం 12:15 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా సమీకృత కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ వద్దకు మంత్రులు రానున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో ముప్పిరి తోట గ్రామానికి చేరుకుని 12:30 నుండి 2 గంటల వరకు గ్రామంలో నిర్వహించే భూభారతి అవగాహన సదస్సు లో పాల్గొననున్నారు.అనంతరం ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో భోజనం చేసి మధ్యాహ్నం 3 గంటల 15 నిమిషాలకు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బయలు దేరుతారని, మంత్రుల పర్యటనకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మే 24 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ సోమవారం తెలిపారు.పెద్దపల్లి జిల్లాల్లోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజనంతో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను విద్యార్థికి 42 వేల చొప్పున, నాన్ - రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్ తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను ప్రతీ విద్యార్థికి 28 వేల చొప్పున చెల్లించబడుతుందనీ తెలిపారు.దరఖాస్తు ఫారముల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము పెద్దపల్లి యందు సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను మే 24 లోగా కార్యాలయములో అందించాలని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి పెళ్లి రోజు ను పురస్కరించుకుని కలవ చర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మధుకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మోలుమురీ శ్రీనివాస్ మరియు డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. డైరెక్టర్ మధుకర్ రెడ్డి తమ సంతోషకరమైన సమయాన్ని ఒక పేద కుటుంబానికి సహాయం చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మోహన్, తీగల శ్రీధర్, అసం రాజు, నాంసాని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచా యతీ పరిధిలోని పిల్లిపల్లె గ్రామంలో సోమవారం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కమాన్ పూర్ కు చెందిన వేద పండితులు గడియారం సత్యనారాయణ శర్మ గడియారం మనోజ్ శర్మ గడియారం వేదశర్మల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛాలా మధ్య అమ్మవారిని ఆలయంలో ప్రతిష్ట చేశారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, మరియు నిత్య పూజ మూల మంత్ర భవనములు, మంత్ర ప్రతిష్టాపన శాంతి హెూమం నిర్వహించారు. ఉద్వాసన బ్రాహ్మణ ఆశీర్వచనము తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే పిల్లి పల్లె చెందిన ముదిరాజ్ మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి వద్ద పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని పంటలు సమృద్ధిగా పండాలని అమ్మ వారిని వేడుకున్నారు. సోమవారంతో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమం పూర్తయింది. మళ్లీ జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. నూతన ఆలయం నిర్మించడంతో ఈ ప్రాంతానికి శోభ సంతరించుకుంది. అలాగే రెండు రోజుల పాటు ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించగా పిల్లి పల్లెలో పండుగ వాతావరణం ఎలా ఉంది. ఈ ఉత్సవాలకు గాను పట్టణ ప్రాంతాల నుండి పిల్లి పల్లె గ్రామస్తులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

# హనుమాన్ మాలధారుల రథం ఊరేగింపు


**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ విరమణ రథయాత్ర సోమవారం చేయడం జరిగింది. హనుమాన్ 41, 21,11 మాల వేసుకున్న స్వాములు శ్రీరామ నామ జపంతో కమాన్ పూర్ మండల కేంద్రాల్లోని పురవీధుల గుండా తిరుగుతూ శోభాయమానంగా శోభాయాత్ర చేయడం జరిగింది. వీరు వివిధ హనుమాన్ మరియు ఆదివరాహస్వామి ఆలయాల్లో మాలాధారణ ధరించి అందులోనే ఉంటూ నిత్యం పూజలు చేసి రామనామ స్మరణతో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జంగపల్లి అజయ్, చిర్ర సత్యం, దేవు నూరి చంద్రమౌళి, సుద్దాల కృష్ణమూర్తి, పొన్నం రాజు, బుర్ర రాజు, కొమ్ము శ్రీనివాస్, గుంపుల స్వామి, జంగపల్లి నాగరాజు, కాడిపెల్లి సుమన్, కమ్మగాని అనిల్ ,తాటికొండ లింగాచారి, చెన్నోజు చంద్రశేఖర్, నగునూరి అనిల్ గెల్లు లింగయ్య తదితరులు మాల ధారణ స్వాములు పాల్గొన్నారు. అలాగే చిన్నారి బుర్ర సాయి నిశాంత్ స్వామి శోభ యాత్రలో భాగంగా కమాన్ పూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి వేషధారణ వేసి అందరిని ఆకర్షించారు.

# కమాన్ పూర్ ఇన్చార్జి ఎంపీఓ గా శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల ఇన్చార్జి మండల పంచాయతీ అధికారి గా అంబటి శంకర్ ను నియమిస్తూ ఎంపీడీవో గంగాల లలితాదేవి ఉత్తర్వులను జారీ చేశారు. ఇక్కడ మండల పంచాయతీ అధికారిగా పని చేసిన కాటం భాస్కర్ ఈనెల 7న నర్సంపేట మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. ఆయన వెళ్లిన తర్వాత ఎవరిని కేటాయించకపోవడంతో జూలపల్లి గ్రామ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న అంబటి శంకర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఎంపీడీవో తెలిపారు.

# మున్నూరు కాపుల ఐక్యతే ఆయుధం

**- పటేల్ గెజిట్ సాధనకు యుద్ధంలా పని చేయాలి - త్వరలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఎన్నికలు**
**- కొండ దేవయ్య, చల్లా హరిశంకర్**

సూర్య కరీంనగర్



మున్నూరు కాపుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధన కోసం ఐక్యతే మౌలిక ఆయుధమని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని నక్షత్ర హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పటేల్ గెజిట్ సాధన లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులందరూ యుద్ధంలా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో మున్నూరు కాపు సంఘం ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే రోజు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే గ్రామ స్థాయి నుంచి మండల స్థాయిలో అధ్యక్షులు, కార్యదర్శులను ఓటర్లుగా గుర్తించామని, నామినేషన్ ప్రక్రియ త్వరలో బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఆరుగురు సభ్యులతో కూడిన ఎన్నికల కమిటీని నియమించామని పేర్కొన్నారు. రావు, రెడ్డి అనే పదాలు మున్నూరు కాపుల పేర్లకు చేరి ఉండటంవల్ల జనగణనలో సంఖ్య తక్కువగా నమోదు కావడమన్నది తీవ్రమైన అన్యాయమని, ఇది హక్కుల సాధనకు అడ్డంకిగా మారుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లాంటి ప్రజాప్రతినిధులు చొరవ చూపి కేంద్రాన్ని ఒప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పటేల్ గెజిట్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో సంఘ భవనాల కోసం రెండు ఎకరాల స్థలాలు, విద్యార్థుల కోసం వసతి గృహాల ఏర్పాటు, కార్పొరేషన్ స్థాయిలో ప్రాతినిధ్యం వంటి పలు డిమాండ్లను ప్రభుత్వం ఎదుట ఉంచినట్టు తెలిపారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా మున్నూరు కాపులకు ప్రభుత్వం అన్ని హక్కులు కల్పించాలని స్పష్టంచేశారు. మున్నూరు కాపులు ఒకే కులం, ఒకే సంఘంగా ఐక్యతతో ఉంటేనే తమ సామూహిక శక్తిని ప్రభుత్వాలు గుర్తిస్తాయని కొండ దేవయ్య అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్న ఎన్నికలు, రేపటి పటేల్ గెజిట్ సాధనకు బలమైన పునాది కాబోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా మున్నూరు కాపులు వివిధ హోదాల్లో ఉన్నారని తెలిపారు. ఆగస్టులో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టీఎంకేజేఏఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తలక్ష్మణ్ పటేల్, రాష్ట్ర లీగల్ కన్వీనర్ ఒంటెల రత్నాకర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, ప్రతినిధులు మారం రత్నాకర్, ఆదిమల్లేశం పటేల్, బొల్లం లింగమూర్తి పటేల్, ముప్పిడి సునీల్ పటేల్, తోట కోటేశ్ పటేల్, ఆకుల రాజయ్య పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ పటేల్, మధు పటేల్, మందశ్రీనివాస్ పటేల్, శ్రీనివాస్ పటేల్ జక్కుల సుమ పటేల్, సుగుణాకర్ పటేల్, మారుతి పటేల్, ఆవుల శ్రీనివాస్ పటేల్, ప్రశాంత్ పటేల్, గంప వెంకన్న పటేల్, మడ్లపల్లి శ్రీనివాస్ పటేల్, కర్ర రాజశేఖర్ పటేల్, నుజెట్టి వాణి పటేల్, జాజుల వెంకటేష్ పటేల్, చీరాలు పటేల్, సురేందర్ పటేల్, అమర్ పటేల్, కోక్కడ అజయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన వెలిచాల విద్యార్థి

**- ఏపీ ఈసెట్‌లో "సరస్వతి" పుత్రుడు**


సూర్య రామడుగు



జేఎన్టీయూ అనంతపూర్ ఏపీఈసెట్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ విభాగంలో రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన పెద్దిగారి రాకేష్ ఏపీ ఈసెట్లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించారు. ప్రథమ ర్యాంకు సాధించిన సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ హెచ్ఎం ఉప్పల శ్రీనివాస్ కో కరస్పాండెంట్ ఉప్పల సత్యం సోమవారం అభినందించారు. రాకేష్ పదో తరగతి స్థానికంగా ఉన్న సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో పూర్తిచేయగా సికింద్రాబాద్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో పాలిటెక్నిక్ చదివాడు. ఫస్ట్ క్లాస్ నుంచి చదువులో ముందంజలో ఉండే రాకేశ్ ఇంజినీరింగ్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్ బాబు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం 57 మంది లబ్ధిదారులకు 22,48,500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించడం ద్వారా వారికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ మండల అధ్యక్షునిగా నేలవేణి ఉదయ్

సూర్య - మానకొండూర్



భీమ్ ఆర్మీ మానకొండూరు మండల అధ్యక్షులుగా పచ్చునూర్ గ్రామానికి చెందిన నేలవేణి ఉదయ్‌నీ ఏకగ్రీవంగా నియమించినట్టు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన పదవిని మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ భీమ్ ఆర్మీ నీ బలోపేతం చేస్తూ నిరంతరం యువతలో మనోధైర్యని ఇస్తూ ఎల్లవేళలా భీమ్ ఆర్మీకి కృషి చేస్తానని తెలిపారు. తన నియమానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి నరేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించిన గ్రామస్తులు

**- హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

సూర్య రామడుగు



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో గ్రామస్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి విగ్రహాన్ని పునప్రతి ష్టించారు. ఈ పూజా కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై పూజారుల చేతుల మీదుగా పూజలు చేశారు. ఆలయ అర్చకులు విశేషంగా పూజలు జరిపి విగ్రహాన్ని పునప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యంతో పాటు నాయకులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాసారపు పరుశురాం గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వెండి సత్యం, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, బొమ్మర వేణి తిరుపతి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఎడవల్లి నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నార్ల రమేష్, రాజిరెడ్డి, గ్రామస్తులు, అంజన్న స్వాములు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా "కొనసాగుతున్న"అక్రమ మట్టి రవాణా"?

**- ఇండ్ల నిర్మాణం పేరుతో ఆగని "అక్రమ మట్టి రవాణా"**

సూర్య రామడుగు



రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఈ క్రమంలో దేశరాజుపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుంది. ఈ క్రమంలో దేశరాజుపల్లి ఊర చెరువులో మొరం మట్టిని కొత్తపల్లికి చెందిన ఓ వ్యక్తి జెసిబి ట్రాక్టర్ల సహాయంతో ఇందిరమ్మ ఇండ్లకు మొరం తరలిస్తున్నారు. దీంతోపాటు ఇదే అదునుగా చేసుకొని పరిసర గ్రామాల ప్రజలకు కమర్షియల్‌గా మట్టిని అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తూ యదేచ్ఛగా తరలిస్తున్న రెవెన్యూ యంత్రాంగం ఇరిగేషన్ శాఖ అధికారులు మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న మరి ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి అక్రమ మట్టి రవాణా నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అంగరంగ వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

సూర్య - మానకొండూర్



మానకొండూరు మండల గంగిపల్లి గ్రామ శివారులో నెలకొన్న శ్రీ యేదుగుట్ట మల్లిఖార్జునస్వామి దేవాలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా ఘనంగా నిర్వహించారు. శ్రవణా నక్షత్రయుక్త మిథున లగ్న పుష్కారాంశ సుముహుర్తమున యంత్ర, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ దేవాలయ దృగ్భలి, దృష్టికుంభం, దర్శనము, మహాపూర్ణాహుతి, కలశోధ్వాసన, అవభృథం, మహాదాశీర్వచనము, వేదపండితులు బ్రహ్మశ్రీ చౌదరి మఠం వినోద్ కుమార్ శాస్త్రి, పురోహితులు చిట్యాల సంతోష్ కుమార్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ప్రజా సంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి సంపత్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రెడ్డి సంపత్ రెడ్డి, ధ్వజ స్థంభ దాత బొడ్డు మల్లీశ్వరి-తిరుపతి యాదవ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గంగుల రవి, నాకారపు శ్రీనివాస్, బకారపు తిరుపతి, చుట్టు పక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ నాటక ప్రదర్శన

సూర్య గన్నేరువరం



గునుకుల కొండాపూర్‌లో శ్రీ నల్ల పోచమ్మ నాటక ప్రదర్శన భజన మండలి వారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రవికుమార్ గౌడ్ బెజ్జంకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాలపట్ల కనకయ్య గౌడ్, గన్నేరువరం మండల యువజన ఉపాధ్యక్షులు లింగంపల్లి హరీష్, యువజన నాయకులు న్యాలపట్ల రమేష్ గౌడ్, నల్ల పోచమ్మ నాటక ప్రదర్శన అధ్యక్షులు జాగిరి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నేలపట్ల శంకర్ గౌడ్, ముఖ్య సలహాదారులు కొరివి కొమురయ్య, లింగంపల్లి అనిల్, ఆహ్వాన కమిటీ చైర్మన్ లింగంపల్లి తిరుపతి, భక్త బృందం హనుమండ్ల భాస్కర్, కొరివి చెన్నయ్య లింగంపల్లి కనకయ్య, లింగంపల్లి శంకర్, కొరివి విజయ్, కొరివి గంగరాజు, తాళ్లపల్లి రమేష్, హనుమండ్ల ధర్మరాజు, గొల్లపెల్లి బాలయ్య, కొరివి రాములు, కొరివి రవి, సంఘం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

సూర్య తిమ్మాపూర్



భారతదేశ రాజకీయలలో నిజాయితీకి, నిస్వార్థానికి, నైతిక విలువలకు నిలువుటద్దంలాంటివారు కామ్రేడ్, పుచ్చలపల్లి సుందరయ్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్ జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్‌లు కొనియాడారు. సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్, సీపీఎం జెడ్పిటిసి కాంటెస్ట్ అభ్యర్థి మాతంగి సుమలత, మండల రైతు సంఘం నాయకులు చిలుకూరి బాల య్య, మండల నాయకులు బోర్ర అజిత్, మాతంగి రాజయ్య, బోర్ర ప్రవీణ్, బోర్ర శ్రీకాంత్, మాతంగి రఘు తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం నిర్మించాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**- వాలీబాల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బీరెడ్డి కర్ణాకర్ రెడ్డి**

సూర్య రామడుగు

రామడుగు మండల కేంద్రంలో మినీ స్టేడియంను నిర్మించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌కు వాలీ బాల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు భీరెడ్డి కరుణాకర్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూవాలీబాల్ క్రీడాకారులకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించి రైలులో ఉచితంగా ప్రయాణం కల్పించాలని ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రీడల వల్ల యువతకు మానసిక శారీరకంగా దృఢ త్వంతో పాటు మనసుకు ప్రశాంతత నెలకొంటుందని అన్నారు. వాలీబాల్ క్రీడాకారులు, రామడుగు మండలం రాష్ట్రంలోని ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు.

# డెంగ్యూ ప్రబలకుండా ముందస్తుగా పారిశుధ్య పనులు చేపట్టాలి

**-జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా -నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి**

**-సిరిసిల్ల, వేములవాడలోని వార్డుల్లో డ్రైయిన్లు శుభ్రం చేయాలి -ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే పాటించాలి**

**-సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు, అధికారులకు అవగాహన**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో డెంగ్యూ ప్రబలకుండా ముందస్తుగా పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.డెంగ్యూ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో పిపిటి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో డెంగ్యూ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలని అన్నారు. ప్రతి మున్సిపల్ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేయాలని, నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని, ప్రతి మంగళ/ శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని పేర్కొన్నారు నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో కీటక నాశన/ యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని ఆదేశించారు. డ్రైయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలచే అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారు చేసి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు తమ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత , దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వార్డు సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, వైద్య సేవలు



అందించాలని, అనుమానితుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలోని హాస్పిటల్లో డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రతి మంగళ వారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఫాగింగ్ యంత్రాల పనితీరును పరిశీలించి వాటిని బాగు చేసి రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, మున్సిపల్ కమిషనర్లు అన్వేష్, వాణి,సంబంధిత వైద్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**- భూభారతి సమస్యలు పరిష్కరించాలి - ప్రభుత్వ సొంత భవనాల మార్కింగ్ పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు. మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లలో 329 భూభారతి



దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

### ప్రజావాణికి 319 దరఖాస్తులు

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 319 దరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి అర్జీలను స్వీకరించారు.కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఈ. ప్రతాప్ గ్రామ శివారు సర్వే నెంబర్ 48 లో గల 27 గుంటల భూమి మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ మంథని కు రాస్తూ సమస్య పరిష్కారానికి విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్



తెలిపారు.పెద్దపల్లి పట్టణం బండారి కుంటకు చెందిన ఏ. శ్రీధర్ 34వ వార్డులో ఉన్న తన భూమిని అంజయ్య అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని సెట్ బ్యాంక్ లేకుండా నిర్మాణం చేశారని, దీనిపై విచారించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రద్దుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కొదురుపాక రైతులు చెరువు కట్ట నుంచి పొలాలకు వెళ్లే రోడ్డుకు బండలు అడ్డు వేసి రాకపోకలు నిలిపి వేస్తున్నారని వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన షహీదా బేగం తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని పదవ తరగతి వరకు చదివానని తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారథి సొసైటీ రాష్ట్ర అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్లలో.. దారుణం.

**- భార్య గొంతు నలిపి చంపిన భర్త.**

**- మామిడికాయలు తెచ్చిన తంట.**

**- రాజును కఠినంగా శిక్షించాలని మృతురాలి తల్లితండ్రుల డిమాండ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మామిడికాయల గొడవ, కుటుంబ కలహాలతో భార్యను గొంతు నలిపి భర్త చంపిన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామానికి చెందిన సంపంగి మల్లేష్- ఎల్లమ్మ,ల రెండవ కూతురు అంజలిని అదే గ్రామానికి చెందిన సూర రాజనర్సు- మల్లమ్మ ,ల రెండవ కుమారుడైన రాజ్ కుమార్ కు ఇచ్చి గత పది సంవత్సరాల క్రితం కట్న కానుకలు ఇచ్చి, సాంప్రదాయబద్ధంగా వివాహం జరిపారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు 8 సంవత్సరాలు,18 నెలల చిన్న కుమారుడు ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం మామిడి కాయల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. గత కొన్ని రోజుల నుండి తరచు భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయి. తన భార్య అంజలితో తరచూ గొడవలు జరుగుతున్నాయనే నెపముతో రాజ్ కుమార్ అతిగా కోపం తెచ్చుకొని తన భార్య అంజలి (27) గొంతును గట్టిగా నలిపి చంపాడు. మృతురాలు తండ్రి సంపంగి మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా అంజలిని భర్త రాజు తరచు వేధింపులకు గురి చేస్తున్నట్టు బంధువులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం రాత్రి అంజలిని తీవ్రంగా కొట్టినట్లు బంధువులు ఆరోపించారు. తరువాత అంజలి రాత్రి నిద్రిస్తుండగా గొంతు నలిపి హత్య చేసినట్లు బంధువులు పేర్కొంటున్నారు. అంజలి మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతురాలి తల్లిదండ్రుల, చిన్నారుల రోదనలు, పలువురిని కంటతడి తెప్పించాయి. స్థానిక నాయకులతో పాటు పలువురు మండల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి...

**- ఫీవర్ సర్వే సక్రమంగా చేపట్టాలి**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పర్యటించారు.గ్రామంలోని పలువురు జ్వరంతో బాధపడుతుండగా, వారి ఇంటికి వైద్య బృందంతో కలిసి కలెక్టర్ వెళ్లి వివరాలు అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలు తమ ఇంట్లో, పరిసరాల్లో నీరు నిలువుండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రతి రోజూ క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని వైద్య అధికారులకు సూచించారు. జ్వరం లక్షణాలు ఉన్న వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా వైద్యాధికారి రజిత, ఇన్చార్జి ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ ట్రైనీ ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అలుగునూర్,రామకృష్ణ కాలనీ లలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మాదకద్రవ్యాల వినియోగం వలన ముఖ్యంగా యువతపై కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను వివరించారు. అలాగే, మత్తు పదార్థాలపై నియంత్రణ అవసరాన్ని హైలైట్ చేశారు. తదుపరి నివారణ చర్యలలో భాగంగా, ఆ ప్రాంతంలో కుక్కల బృందంతో (డాగ్ స్క్వాడ్) తనిఖీ చర్యలు కూడా చేపట్టడం జరిగింది.

# విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

## -అధునాతన పద్ధతులు తెలుసుకోవాలి -అప్పుడే మనము ఎవరినైనా ధైర్యంతో రక్షించగలుగుతాం

## - డైరెక్టర్ (పా,పీ&పీ) కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి యాజమాన్యం ఇచ్చే విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ (పా,పీ%�. %పీ) కొప్పుల వెంకటేశ్వర్లు కోరారు. 8వ కాలనీ లోని రామగుండం ఏరియా మైన్ రెస్క్యూ స్టేషన్ లో సోమవారం పోలీసులకు విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం ఆయన ప్రారంభించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నునావత్ బలరాం నాయక్ ప్రత్యేక చొరవతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోలీసులకు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ పోలీసు సిబ్బందికి ఈ శిక్షణ తప్పనిసరని ఆయన అన్నారు. ప్రజలను విపత్తు కార్యక్రమాల నుండి రక్షించే బాధ్యత 100 శాతం పోలీసుల పైనే ఉంటుందని,అందుకే వారు దీనిపై పూర్తిస్థాయిలో



అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రస్తుతం అనేక టెక్నాలజీలు వచ్చాయని వాటిని వినియోగించుకోవాలని, తద్వారా మనము విపత్తు జరిగినప్పుడు ముందుండి ధైర్యంతో కాపాడిన వారమవుతామన్నారు. మంచిర్యాల జిల్లా గుడిపేటా ప్రాంతంలోని 13వ బెటాలియన్ కు చెందిన కమాండెంట్ వెంకట రాములు ఆధ్వర్యంలో పోలీసులు ఇక్కడికి చేరుకున్నారు.



1200 మంది ఎస్.డీ. ఆర్.ఎఫ్ సిబ్బందికి 36 రోజుల వ్యవధిలో శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 100 మందికి ఒక్క బ్యాచ్ గా 3 రోజుల శిక్షణ ఇస్తారు.

ఈ శిక్షణలో భాగంగా పాల్గొనే వారికి వివిధ విపత్తు నిర్వహణ పరికరాలు,అధునాతన రెస్క్యూ పద్ధతుల వాడకంపై అవగాహన కల్పిస్తారు. రెస్క్యూ రికవరీ విధానాలను, అలాగే విపత్తు పరిస్థితుల్లో అత్యవసర గాయం చికిత్స పద్ధతులను కూడా కవర్ చేసే విధానంపై శిక్షణ ఇస్తారు. జనరల్ మేనేజర్ (రెస్క్యూ సర్వీసెస్) కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో చేర్చబడిన వివిధ విషయాలు, ప్రాక్టికల్ సెషన్లను వివరించారు. అగ్నిని, భవనం పతనం, గని విపత్తు రక్షించడానికి,ప్రథమ చికిత్స విధానాలను వివరించారు. ప్రారంభ సెషన్‌ను రామగుండం ఏరియా జనరల్ మేనేజర్ (క్వాలిటీ) డేబ్బూలాల్.బైద్య ప్రారంభించి పలు విషయాలను తెలియచేశారు. రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి. మాధవరావు శిక్షణ యొక్క సున్నితమైన ప్రవర్తన కోసం విస్తృతమైన, సమర్థవంతమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం ఎస్.డీ. ఆర్. ఎఫ్ జట్లలో విపత్తు ప్రతిస్పందన సంసిద్ధత, కార్యాచరణ సంసిద్ధతను గణనీయంగా బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం...చేయూతనిద్దాం...

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆపదలో ఉన్నవారిని ఆదుకుని వారికి చేయూతనిద్దామని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిపల్లె గ్రామానికి చెందిన ముక్కెర లక్ష్మి - వెంకటేష్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె వైష్ణవి డిగ్రీ చదువుతుంది. ఆమె ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఆమె వైద్య సహాయం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ వారిని సంప్రదించి తమ కుమార్తె వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో రూ, 1,04,000 లు జమ చేశారు. ఈ డబ్బులను సోమవారం ఎస్. ఐ కొట్టె ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా సదరు బాధిత కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంగా అందజేయించారు. వైష్ణవి గత కొద్ది రోజుల క్రితం లివర్ సమస్యతో అనారోగ్యానికి గురైంది. ఆమె వైద్య చికిత్స కోసం రూ, 6 లక్షలకు పైగానే ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తమవంతుగా ఆర్థిక సహాయం అందజేయడం



తో పాటు ఇంకా ఎవరైనా ఆర్థిక సహాయం చేసే వారు బాధిత వైష్ణవి కుటుంబానికి అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కొట్టె ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు మచ్చగిరి రాము తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఒక బృందంగా ఏర్పాటై.. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ.. అండగా నిలుస్తూ వస్తుండడం అభినందనీయమని కొనియాడారు. సామాజిక సేవా దృక్పథం తో ఏర్పడిన హెల్పింగ్ హ్యాండ్స్ ఎందరో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ.. భరోసాను కల్పిస్తున్నారన్నారు. ఇది ఎంతో శుభ పరిణామమని, ఇదే స్ఫూర్తితో.. ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ.. ఇంకెందరో ఆపదలో ఉన్న పేద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఒక మంచి సేవ దృక్పథంతో ముందుకు సాగుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ మాట్లాడుతూ సాయం అందించిన ప్రతి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులందరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, మునుముందు అందరి సహకారం ఇలాగే ఉండాలని, మరిన్ని మంచి కార్యక్రమాలు అందరం కలిసి చేయాలని, అందుకు ఎల్లప్పుడూ సభ్యులు అందరూ సంపూర్ణ సహకారం కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బండ సాయి శంకర్, నారగోని సతీష్ , జబ్బార్ ఖాన్, గాదె బాలు ఇనగంటి రోహిత్ రావు,సాన రామకృష్ణారెడ్డి, మచ్చగిరి రాము, పిల్లి రాజు, మెడగోని విజయ్, మల్యాల విజయ్, గీసగోని శ్రీనివాస్,సయ్యద్ జాకీర్, మెహరాజ్ ఖాన్,మల్యాల రమేష్, మల్యాల నరేష్, నారగోని ప్రశాంత్, పిట్టల తిరుపతి, మెడగోని శేఖర్ ,సయ్యద్ నజీబ్, Md అజ్జర్, , జంగపల్లి రాజేశం, దోనికేనా విజయ్, కొలేటి మహేష్, సాన సురేష్,కుసుమ శ్యామ్ ,గుజ్జ రణధీర్, ఆయిలీ వినయ్, చిగురు రవీందర్,సంద వంశీ, చొప్పరి సది, తదితరులు పాల్గొన్నారు.

# జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న త్యాగశీలి పుచ్చలపల్లి సుందరయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికికట్టుబడి ఉన్న త్యాగశీలి పుచ్చలపల్లి సుందరయ్య అని సీనియర్ నాయకుడు ఏం.ప్రభాకర్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని సిఐటియు కార్యాలయంలో దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సీనియర్ నాయకుడు ఏం.ప్రభాకర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు ఈ.కుమార్, ఏం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుందరయ్య దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మించిన నాయకులు అని, భారతదేశంలో సీపీఎం పార్టీ నిర్మాతలలో ఒకరు పీడిత, అణగారిన వర్గాలకు ఎన్నో ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించారన్నారు. తన చిన్నతనంలో తమకుటుంబ భూములు దున్నే జీతగాళ్ళకు తనతో పాటుగా సహపంక్తి భోజనాలు పెట్టించే వారని, తమ వాటా భూములు బీదలకు పంచారని, సమాజాన్ని తమ పిల్లలుగా భావించి




కుటుంబ నియంత్రణ చేసుకొని వివాహం చేసుకున్నారని, పార్లమెంటులో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడుగా సైకిల్ పైన పార్లమెంట్ కు వెళ్ళేవారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి హుందాగా వ్యవహ రించేవారని, ఎంతో నిడంభారంగా సాదా సీదాగా రెండు జతల బట్టలు,రెండు రగ్గులు,ఒక సైకిల్ అలాగా ఉండేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లల్లు ను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామం పిల్లి పల్లె లో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరుడు మహమ్మద్ యూసుఫ్ లల్లు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతికగా పాల్గొన్న లల్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ పిల్లి.రాజు, మబ్బు సది, పిల్లి మల్లయ్య, పిట్టల బాలు, రాచకొండ శ్యామ్, చొప్పరి సధి, పిట్టల సదానందం, చొప్పరి సంతోష్ పాల్గొన్నారు.

# వాస్తవ లాభాలను ప్రకటించి 40 శాతం లాభాల వాటా చెల్లించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి వాస్తవ లాభాలపై వాటా 40 శాతం జాప్యం లేకుండా చెల్లించాలని డైరెక్టర్ ( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు పా) కొప్పుల వెంకటేశ్వర్లు కి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి లు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థ పరంగా 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగిసిందని, ఇప్పటి వరకు ప్రకటించని వాస్తవ లాభాలు, జాప్యం లేకుండా వెంటనే ప్రకటించి 40 శాతం వాటాను పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 70.12 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 37 వేల కోట్ల బిజినెస్ జరిగిందని, వాస్తవ లాభాలు లాభాలు రూ.4701 కోట్లు ప్రకటించి, సిఎస్ఆర్ నిధులు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ మళ్లింపులు మినహాయింపులు రూ.2289 కోట్లు పోను, రూ.2412 కోట్లలో దానిలో 33 శాతం అంటే 795.96కోట్ల రూపాయలను గత సంవత్సరం చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను 69.01మిలియన్ టన్నులు సాధించారని, వేల కోట్ల వ్యాపారం జరిగిందని, గత సంవత్సరం పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈ సారి లాభాల వాటా 40 శాతం ప్రకటించాలని కోరారు. కార్మిక కుటుంబాలకు పిల్లల చదువులు కాలేజీ హాస్టల్ స్కూల్స్ ఫీజులు చెల్లించుటకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా ఉంటుందని, త్వరితగతిన పూర్తి చేసి జూన్ మాసంలో చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, ఏరియా కార్యదర్శి రౌతు రమేష్ , దోనికెల రమేష్, తిరునహరి కిరణ్ కుమార్, సల్ల వేణు, పాక కృష్ణ, కందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై రైతులకు జీలుగు విత్తనాలు.

**సూర్య, పాలకుర్తి.**



సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం జీలుగు తో పాటు పచ్చి రొట్ట తదితర విత్తనాలను అందించడం జరుగుతుందని రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని పుట్నూరులో రైతులకు ఉచితంగా జీలుగు పచ్చి రొట్టె విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా అందించారు. ఇది రైతుల ప్రభుత్వమని రైతులకు మేలు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రమిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర రమేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సోషల్ మీడియా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రియ శిష్యుడు బొడ్డు పెళ్లి సాయి కిరణ్ జన్మదిన వేడుకలను పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కేకు కట్ చేసి సాయి కిరణ్ ను ఆశీర్వదించారు. సాయి కిరణ్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒకప్పుడు బతకడానికి ఇక్కడికి వచ్చేవారు

## - ఆనాటి పరిస్థితులను మళ్లీ తీసుకురావడమే నా లక్ష్యం - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం ప్రాంతం అంటే ఒకప్పుడు అక్కడికి పోతే ఏదో ఒక పని చేసుకుని బతుకచ్చు అనే భరోసా ఉండేదని, కానీ ఇప్పుడు ఇక్కడి నుండే వలసలు వెళ్లడం చూసిన తనకు తిరిగి మళ్లీ ఆ రోజులను తీసుకురావాలనే సంకల్పంతో రామ గుండం ప్రాంతానికి పూర్వవైభవం తీసుకువచ్చేం దుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు చుట్టుపక్కల గ్రామాలు, వివిధ ప్రాంతా ల నుంచి ప్రజలు రామగుండం ప్రాంతానికి బతుకుతెరువు కోసం వచ్చేవారని, ఇప్పుడు ఇక్కడి నుండే ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం చూస్తుంటే బాధేస్తుందని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని "మాంచెస్టర్ ఆఫ్ సిటీ" గా మార్చాలని లక్ష్యంతో, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో రామగుండం ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువస్తానని నమ్మకం, విశ్వాసం తనకుందని చెప్పారు. ఇప్పటికే రామగుండంలో చేపట్టేందుకు రూ.300 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు లభించిందని, ఇందులో రూ.100



కోట్ల పనులు నిర్మాణ దశలో ఉన్నాయని, త్వర లోనే అవి పూర్తి కావడం జరుగుతుందని చెప్పారు. మొట్టమొదటిసారిగా ఎండాకాలంలో ట్యాంకర్ల ద్వారా కాకుండా ప్రజలకు నేరుగా మంచినీరు అందించే కార్యక్రమాన్ని విజయ వంతం కావడం సంతోషంగా ఉందని, భవిష్య త్తులో ప్రజలకు మంచినీటి కష్టాలు అనేవి ఉండకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నివసించే అన్ని వర్గాల, మతాల ప్రజలను గౌరవించుకోవడం జరుగుతుందని, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (యుఐడిఎఫ్) కింద రామగుండం నగరానికి దాదాపు రూ.90 కోట్ల నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. ముఖ్యంగా రామగుండం ప్రాంతానికి చెందిన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఒక గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే ఇక్కడ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసుకుని యువతలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఆదివారం గోదావరిఖని పట్టణంలో జరిగిన మెగా జాబ్ మేళాలో దాదాపు 8,000 మంది యువత పాల్గొనగా, 3,029 మందికి ఉద్యోగ అవకాశాలు లభించడం గర్వంగా ఉందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నిత్యం రామ గుండం ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీ పడకుండా నిధులు సమకూ ర్చేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. తనపై, తన పాలనపై ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా తాను చేపట్టే కార్యక్రమాలే వాటికి సమాధానం చెబుతాయని మరో మారు స్పష్టం చేశారు. ఇంకా ఈ మీడి యా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ దాని అను బంధ సంఘాల నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, తిప్పా రపు శ్రీనివాస్, దీటి బాలరాజు, పాతపల్లి ఎల్లయ్య, ఎండి.ముస్తఫా పాల్గొన్నారు.

# జల వనరుల స్థలాల కబ్జాను అధికారులు అరికట్టరా...?

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లోని జల వనరులైన చెరువులు, కుంటాల స్థలాల కబ్జాలకు సంబంధిత అధికారులు అరికట్టలేరా? అని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలి పాక సమ్మయ్య అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా హుజురా బాద్ పట్టణంలోని చెరువులు, కుంటలు, వాగు లు, కట్టు కాలువలు కబ్జాలకు గురవుతున్నా యని, సంబంధిత అధికారులకు ఎప్పుడు ఫిర్యా దు చేసిన పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. హుజురాబాద్‌లో జరుగుతున్న కబ్జాలపై తెలిసికూడా వాటిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై త్వరలోనే సిఎంఓ ఆఫీస్ లో ఫిర్యాదులు చేస్తానని అన్నారు. హుజురాబాద్ నడి బొడ్డులోని సర్వే నంబర్ 2477 లోని గంగోని కుంట విస్తీర్ణంలో 12 ఎకరాల 16 గుంటలు ఉండాలని కానీ కబ్జాదారుల కోరల్లో పడి ఇప్పుడు కనీసం 6 ఎకరాలు కూడా లేదని అన్నారు. జమ్మికుంట



రోడ్డు కు ఇరువైపులా ఉన్న మోడల్ చెరువు నుండి చంద్రవోని కుంట, గుండ్ల చెరువులకు నీటిని తీసుకెళ్లే కట్టు కాలువలు పూర్తిగా కబ్జాలు అయ్యాయని, ఈ విషయంపై ఎన్నోసార్లు మున్సిపాలిటీ, ఇరిగేషన్, రెవెన్యూశాఖల అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యమని అన్నారు. రాబోయే వానాకాలంలో కబ్జాల వల్ల జమ్మికుంట రోడ్డులోని పలు కాలనీలు నీట మునగడం ఖాయమని, రాబోయే నీటి ముంపుకు ఫిర్యాదులు పట్టించుకోని సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో గంగోని కుంట, శిఖం భూమి, బట్టోని కుంట, కట్టు కాలువలతో పాటు వరంగల్ రోడ్డును అనుకోని ప్రవహించే చిలుకావాగును కూడా ఇరువైపుల కబ్జాలు చేసి వాల్టా చట్టాన్ని విస్మరించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, గత నెలలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశానని, దానిపై హుజురా బాద్ ఎంపిడిఓకి ఆదేశాలు అందిన కూడ అక్రమార్కులపై చర్యలు తీసుకుంటున్న దాఖ లాలు లేవని, దానికి చిలుకవాగు పక్కన యథే చ్ఛగా జరుగుతున్న నిర్మాణమే నిదర్శనమని అన్నారు. ఇక్కడి ప్రభుత్వ అధికారులు చెరు వులు, కుంటలు, వాగుల కట్టు కాలువల కబ్జా లను ఫిర్యాదులు ఇచ్చిన ఎందుకు పట్టించుకోవ డం లేదో వాల్టా చట్టం అమలు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో ముఖ్య మంత్రి కార్యాలయంలో ముదిరాజ్ మహాసభ పక్షాన ఫిర్యాదు చేసి తేల్చుకుంటామని అన్నారు.

# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిదాం

## - భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతంగ పోరాట యోధులు. పుచ్చలపల్లి సుంద రయ్య జీవితం ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రములో సిపిఎం జెండా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు. సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టికూడా చిన్ననాటి నుంచి అంటరానితనం కులవివక్ష అసమాతలను సహించేవారు కాదన్నారు. కుల



వ్యవస్థను మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్నా గొప్ప సామాజిక స్పృహ కలిగిన మంచి నాయకులు అన్నారు. పార్లమెంటుకు సైకిలు మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. అప్పటి ప్రధాని సుందరయ్యకు సైకిల్ పెట్టుకోవడం కోసం పార్లమెంటులో ఒక పార్కింగ్ కూడా ఏర్పాటు చేశారు. వందల ఎకరాల భూములను పేదల ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, తనకు పిల్లలు పుడితే డబ్బులు సంపాదించాలి, బంగ్లా లు సంపాదించాలి, ఆస్తులు సంపాదించాలని తనలో స్వార్థం ఏర్పడుతుందని ఒకే ఒక ఆలోచనతో తన భార్యకు పిల్లలు పుట్ట కుండా ఆపరేషన్ చేయించిన, మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అలాంటి వ్యక్తి నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరేందర్,రాజేలయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్,సిపిఎం నాయకులు రమేష్,ప్రవీణ్,రాజయ్య, పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ చైర్మన్ బాలే అరుణ, బాలే రాజేష్ బాబు మనీషా ఆధ్వర్యంలో పురోహితులు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి అల్లీపూర్, సింగారావుపేట, కిష్టంపేట, శ్రీరామ్ నగర్, కురుమపల్లి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్న దాన ప్రసాదాలు స్వీకరిం చారు. గ్రామానికి చెందిన ఎంబారి వెంకట్ రెడ్డి గుడికి వచ్చే భక్తులకు ఆటో సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ రాజలింగం, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య,అల్లీపూర్ మాజీ సర్పంచ్‌లు బాలే శోభారాణి, అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బాలే చంద్రశేఖర్, మోర విజయలక్ష్మి వెంకటేష్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి ఉపాధ్యాయులకు సామర్థ్య నిర్మాణంపై శిక్షణ


**సూర్య, హుజురాబాద్**



ఈనెల 20వ తేదీ మంగళవారం నుండి ఐదు రోజులపాటు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు సామర్థ్య నిర్మాణంపై శిక్షణ కార్యక్రమం జరగ నున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ ఎంఆర్సి భవనంలో రిసోర్స్ పర్సన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలో పనిచేస్తున్న ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, ఎస్జిటి ఉపాధ్యాయులకు హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5 రోజుల ఇన్-సర్వీస్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఉన్నారు. ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు శిక్షణ లేదని, ప్రతిరోజు ఉదయం 9.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుం దని అన్నారు. పాల్గొనేవారి హాజరును తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ అప్ పర్యవేక్షిస్తుందని, చెక్ ఇన్, చెక్ అవుట్ సమయం చాలా ముఖ్యం అని అన్నారు. శిక్షణ హాజరుపై ఏ ఉపాధ్యాయునికి మినహాయింపు లేదని, జూలై 2025 వరకు పదవి విరమణ చేయబోయే ఉపాధ్యాయులకు శిక్షణ నుండి మినహాయింపు ఉందని, ఉపాధ్యాయులు తమ బోధన సబ్జెక్టు యొక్క పాఠ్యపుస్తకాలను విధిగా తీసు కురావాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో రిసోర్స్ పర్సన్స్ గాజుల ఆంజనేయులు, పత్తెం శ్రీనివాస్, ముశం సత్యరాజం, దానెంపల్లి శ్రీనివాస్, అల్లి శ్రీనివాస్, తంగేళ్లపల్లి శ్రీనివాస్, దోమల సదానందం, సాహెదా సల్మా పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులపై స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులపై బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ బిజెపి నాయకులతో కలిసి సోమవారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎస్సై రాహుల్ రెడ్డికి ఇచ్చిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెపు తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామ చంద్రం, బూత్ అధ్యక్షులు దుర్గా శంకర్, యశోద రాజు, ఎడ్ల సుధాకర్ దడిగె గంగయ్య, మోత్కుమోహన్, నోముల భాస్కర్ రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్, జలంధర్, లంబ వేణు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

## - అలయం లో హరహరమహదేవుని పున:ప్రతిష్ఠ - యజ్ఞ పుర్ణహూతి చేసిన అర్చకులు

## - అలయకమిటి అధ్వర్యంలో అన్నప్రసాదం - ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతి పురాతన హరహరమహదేవుని అలయంలో సోమవారం శివపార్వతుల కళ్యణం చౌట్ పల్లి వాస్తవులు కప్పగంతుల గంగప్రసాద్ దిక్షిత్ కరకమమలచే ఘణంగా జరిగింది. పాలరేఅవు గోదావరి నది తిరం లోని మహదేవుని అలయం అలయకమిటీ అధ్వర్యంలో దాతల సహకారంతో అలయ గర్భగుడి ముందు నుతన మండపం,అలయం లో అన్నపుర్ణ దేవి మాత నుతన విగ్రహం



,ఎకశిల ద్వజస్థంబ పున ప్రతిష్ట కార్యక్రమాలు అడంబరంగా నిర్వహించారు. ఆలయప్రాగణ లో యజ్ఞ పుర్ణహూతి చేశారు. అనతరం స్వామి వారి మండపం లో కళ్యాణ నిర్వహించారు. అలయకమిటి అధ్వర్యంలో అన్నప్రసాధ వితరణ జరిగింది. భక్తులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు,గణేష్ శర్మ,అలయ అభివృద్ధి దాతలు,దేవలయకమిటీ,అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మంతెన స్వామి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, మాదిగల సంక్షేమం, హక్కుల సాధన లక్ష్యంగా జరుగుతున్న ఉద్యమాన్ని మరింత పటిష్ఠం చేయడమే లక్ష్యంగా జిల్లా కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయింది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా ఎండపల్లి మండలం రాజరాంపల్లె గ్రామానికి చెందిన మంతెన స్వామి మాదిగని జిల్లా కన్వీనర్ గా నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ సోమావారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదిగ హక్కుల దండోరా ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోనుండి రాష్ట్ర స్థాయికి విస్తరించి, మాదిగల హక్కుల సాధనలో సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీని కోసం ప్రతీ జిల్లాలో, మండలాల్లో, నియోజకవర్గాల్లో సమర్ధవంతమైన నాయకత్వం ఉండాలని, అందులో భాగంగానే జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా మంతెన స్వామి మాదిగని నియమించామని తెలిపారు. మాదిగలకు న్యాయమైన వాటా, ప్రాధాన్యం లభించేందుకు జరుగుతున్న శబ్దధ్వని ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నూతన కన్వీనర్‌పైనే ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపునిస్తూ, మాదిగల సమస్యలను పరిష్కరించాలంటే అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల నుంచి ఒకటైన శక్తిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. మంతెన స్వామి మాదిగకి జిల్లా స్థాయి కార్యకలాపాల్లో సహకరించాల్సిందిగా అన్ని మండల కమిటీలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తేనే ఉద్యమ విజయవంతమవుతుందని అభిప్రాయపడ్డారు.

# 50% రాయితీ పైన జీలుగు విత్తనాల పంపిణీ

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలలో 50% రాయితీ పైన జిలుగు విత్తనాల పంపిణీ ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో %ూవీజ% చైర్మన్ బొరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సొసైటీ చైర్మన్ లు బద్దం గోపి, అంకతి రాజన్న మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, %ూవశీ% లు వినోద్ సాగర్, రవళిక , సాయికృప, రైతులు పాల్గొన్నారు.మండలంలోని ఇబ్రహీంపట్నం సహకార సంఘం, యమాపూర్ సహకార సంఘం,అగ్రోస్ రైతు సేవకేంద్రం ఇబ్రహీంపట్నం,%ణజమీా% డబ్బా,%ణజమీా% గోధుర్ లలో జిలుగు విత్తనాలు అందుబాటులో కలవు.కావలిసిన రైతులు పట్టదర్ పాస్బుక్ , ఆధార్ కార్డు జెరాక్స్ తీసుకుని తమ తమ %ూజుూ% వద్ద పర్మిట్ పొంది జిలుగు విత్తనాలు తీసుకోవాల్సిందిగా కోరనైనది. 30కేజీ జిలుగు బస్త పూర్తి ధర 4174/- సబ్సిడీ 2137/-రైతు చెల్లించాల్సిన ధర 2137-ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది అని తెలిపారు.



# బడుగు బలహీన వర్గాల అభివృ దే టిడిపి ధ్యేయం

## - కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్

**సూర్య -కోరుట్ల**



బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారంకోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మున్సిపాలిటీ, మండలంలోని వివిధ వార్డుల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వ కార్డులు పంచుతూ తెలుగుదేశం పార్టీకి తెలుగు మహిళలు, బీసీలు శ్రీరామరక్ష అని రానున్నది నిశ్శబ్ద విప్లవమని, టిడిపి అధినేత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి గత వైభవం వస్తుందని తెలంగాణ ప్రజలు గతంలో ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి చేసిన అభివృద్ధికి ఇప్పుడు మళ్లీ పట్టం కడతారని, అలాగే మహిళలకు, బీసీలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత మన తెలుగుదేశం పార్టీ,అలాగే మహిళా జన్మభూమి, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత నారా చంద్రబాబునాయుడు అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలే మారుతి ,ఖటకం మహదేవ్, ఈర్నాల గంగులు, నరహరి, మహిళా నాయకురాలు కే దివ్య, జ్యోతి, విజయ, పద్మ, మాలశ్రీ, శాంత, అంజలీ, కళ్యాణి ,సోనీ ,రాణి, చంద్రకళ, లీల ,రాధా తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి.

## - జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు . శనివారం రోజున కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో లో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలోగల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్ మరియు వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ప్రవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని, ప్రవేట్ స్కూల్ బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని, ప్రవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్, ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు.స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ గిరీష్,వజ్ర ,రవాణా శాఖ సిబ్బంది ,వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.



# మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని జోగినపల్లి గ్రామంలో నూతనంగా స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో నూతన మడేలేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి ఈరోజు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు జువ్వడి కృష్ణారావు తో కలిసి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ%శీ% బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఇంద్రల హరీష, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, సైదు గంగాధర్, సహదేవ్అశోక్, అంబేద్కర్ రమేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మ దహనం:

**సూర్య మేడిపల్లి**



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పర్యటనలో భాగంగా బీహార్ రాష్ట్రంలో పోలీసులు అడ్డుకొని ఆయన పై ఎఫ్ ఐ ఆర్ లను నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం రోజు మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఉమ్మడి రవి ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ, నితీష్ కుమార్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక రాహుల్ గాంధీ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడానికి నిరసిస్తూ మోడీ, నితీష్ కుమార్ ల దిష్టిబొమ్మలను దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్గం నవీన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ దప్పు ప్రేమ్ సాగర్ నాయకులు మేకల రాజు శ్రీనాథ్, మధుకర్, అవినాష్, వినోద్, ప్రవీణ్, రూపేష్, తేజ, అజయ్, మల్లేశం, శేఖర్, కార్తీక్, మహేందర్, వంశి,ముస్కెమ్ జలంధర్ లు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గంగారాం మృతి తీరని లోటు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆర్ఎంపి పిఎంపిల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ ఆర్ఎంపి రాపెల్లి రాజ గంగారాం మృతి తీరని లోటు అని ఆర్ఎంపి పిఎంపిల సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలేని రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల నాగరాజు, జిల్లా కోశాధికారి కంది చంద్ర శేఖర్ రావు అన్నారు. రాజ గంగారాం అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందగా ఆయన అంత్యక్రియలు సోమవారం కోరుట్లలో నిర్వహించారు. వారి అంత్యక్రియల్లో జిల్లా యూనియన్ నాయకులు పాల్గొని సంతాపం వెలి బుచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపిల సంఘానికి ఆయన చేసిన సేవలు చిరస్మరనీయం అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఆయన వివిధ పదవుల్లో కొనసాగారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రాజ గంగారాం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఆముద లింగారెడ్డి ఉన్నారు.

# వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో రేపటి నుండి అనగా తేదీ 20.05.2025 నుండి 24.05.2025 వరకు జరిగే ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మండలంలో గల అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొనవలసిందిగా మండల విద్యాధికారి బి. మధు తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమానికి వచ్చే ఉపాధ్యాయులు తప్పనిసరిగా విషయాల వారీగా పాఠ్యపుస్తకాలు, పాఠ్యప్రణాళిక పుస్తకాలు వెంట తీసుకొని రావలసిందిగా సూచించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం హాజరు విషయంలో ఎవరికి ఎటువంటి మినహాయింపు ఉండదని తెలియజేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్య అభివృద్ధి పొందడంతోపాటు విద్యార్థులలో భాషా, గణిత సంబంధిత మౌలిక అభ్యసన సామర్థ్యాల పెంపునకు తోడ్పడుతుందని తెలియజేశారు.

# ఇసుక అక్రమ రవాణాదారుల బైండోవర్

## - ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు - కరీంనగర్ రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి

సూర్య కరీంనగర్

గతంలో ఇసుక అక్రమ రవాణా చేసి కేసులు నమోదైన చేగుర్తి, దుర్శేడ్ గ్రామాలకు చెందిన నలుగురిని కరీంనగర్ రూరల్ మండల్ తహసీల్దార్ ముందు హాజరు పరిచినట్లు కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇక ముందు ఎలాంటి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ చేశామని చెప్పారు. గతంలో కేసులు నమోదైన, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వివిధ వాహనాలకు చెందిన యజమానులు, డ్రైవర్లను బైండోవర్ చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని చెప్పారు.

- అవగాహన కార్యక్రమం

బుధవారం రోజున శుభం నగ్రాలే, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ ఆదేశానుసారం, ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ పి. లక్ష్మా



రెడ్డిలు ఇసుక అక్రమ రవాణా-చట్టపరమైన చర్యలు అంశంపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుకను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోతున్నదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, భవిష్యత్తు తరాలకు తాగునీరు లభించని దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటం సరైనది కాదని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు అయినట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు లారీల లాంటి వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు.

# పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళులు

సూర్య సిరిసిల్ల టౌన్

నేటి రాజకీయాలకు పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారు కావాలని అప్పుడే దేశంలో ఉన్న నిరుపేదలకు న్యాయం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అన్నారు.సిరిసిల్లలోని సుందరయ్య నగర్ చౌరస్తాలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇట్టి వర్ధంతి సభలో పార్టీలకతీతంగా సుందరయ్య నగర్ ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ నేటి రాజకీయాలకు పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారు దేశానికి కావాలని అప్పుడే దేశంలో ఉన్నటువంటి నిరుపేదలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు.ప్రస్తుతం



రాజకీయాల్లో ఉన్నటువంటి వారు అంగుఆర్భాటాలు చూపించ దానికి తప్ప ప్రజలకు సేవ చేయాలని సోయి ఏమాత్రం లేదన్నారు. సుందరయ్య పెద్ద జమీందార్ కుటుంబంలో పుట్టినప్పటికీ తన పుట్టినరోజున తనకు వచ్చిన ఆస్తిని మొత్తం పేదలకు పంచి వారు ఏ విధంగా జీవిస్తారో వారితో పాటు జీవనం కొనసాగించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం అంటరానితనానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ,సిపిఎం కమిటీ సభ్యులు సూరం పద్మ, అన్నదాస్ గణేష్, సుందరయ్య నగర్ ప్రముఖులు రాపల్లి రమేష్,బాల వెంకటేశం, వెంగళ శ్రీనివాస్, బత్తుల రమేష్, సుంచు ప్రకాష్, మార్గం లక్ష్మణ్, కట్ల సతీష్లం, గంపల్లి దేవయ్య, డిస్ సురేష్, గాజుల సదానందం, సిపిఎం జిల్లా నాయకులు మిట్టపల్లి రాజమల్లు, సిరిమల్లె సత్యం, తన్నీరు లక్ష్మీరాజం, నక్క దేవదాస్, బెజిగం సురేష్, జిందం కమలాకర్,స్వర్గం శేఖర్, చందుపట్ల పోచమల్లు, ఎలిగేటి శ్రీనివాస్, భాసా శ్రీధర్, బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య, ఆరోగ్యం పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తుంది కాంగ్రెస్

సూర్య - మానకొండూరు

ప్రజల అవసరాల నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యంతో పాటు విద్య పట్ల అధిక ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్రారంభిస్తారు. అనంతరం లింగాపూర్ గ్రామంలో 20 లక్షల నిధులతో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి చేశారు.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం, విద్య, పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో 100 పడక గదుల ఆసుపత్రిని త్వరలో నిర్మిస్తున్నామని చెప్పారు. నూతనంగా చేపడుతున్న భవన కాంట్రాక్టర్లు ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు తప్పకుండా బిల్డింగ్ నిర్మించి త్వరగా పనులు పూర్తిచేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే బిల్లులు నిలుపుదల చేస్తామని సంబంధిత కాంట్రాక్టర్ ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రేమిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,నాయకులు సంపత్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, కొండ్ర సురేష్, గుడాల మహేందర్ మండల బక్క రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, బుర్ర శ్రీధర్ గౌడ్, రామగిరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ కె ఆర్ యాజమాన్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

సూర్య పాలకుర్తి



హెచ్ కె ఆర్ టోల్గేట్ యాజమాన్యంపై రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు.టోల్గేట్ యాజమాన్యం ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తుందని ఆయన ఆగ్రహించారు. కనీస వసతులు కల్పించడం లేదని సర్వీస్ రోడ్డ విషయంలో యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆయన నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యం సంస్థలో పనిచేసే సిబ్బంది వేతనాల విషయంలో అన్యాయం చేస్తుందని ఆయన ఆగ్రహించారు. 12 సంవత్సరాల నుండి సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని ఇదేమిటి అని అడిగిన వారి పట్ల కక్ష సాధింపు పుకు పాల్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యాజమాన్యం వైఖరిపై ప్రశ్నించిన వారిని ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. యాజమాన్యం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే స్థానిక లారీ డ్రైవర్లకు ఉచిత ప్రయాణాలకు అవకాశం కల్పించాలని సూచించారు.ఆయన వెంట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి,పాత రవీందర్,గంగాధర రమేష్,పరుష వేణి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఉన్నారు.

## లేఔట్ స్థలాలను కాపాడడమే బిజెపి లక్ష్యం

- నాగుల శ్రీనివాస్

సూర్య సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని లేఔట్ స్థలాలను కాపాడడమే లక్ష్యంగా బిజెపి పార్టీ పనిచేస్తుందని, మాకు ఎలాంటి వ్యక్తిగత కక్షలు లేవని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ లేఔట్ స్థలాలను కొంతమంది ఆక్రమించుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం రోజున బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బిజెపి మాజీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ లేఅవుట్ చేసిన స్థలాలలో 10 శాతం స్థలాన్ని మున్సిపల్ వారికి అప్పగించగా అట్టి స్థలాలపై బిజెపి ఆధ్వర్యంలో ఆర్టిఐ ద్వారా సమాచారం తీసుకున్నట్లు తెలిపారు.ఇందులో విద్యానగర్ ప్రాంతంలో 121 గజాల స్థలాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆక్రమించుకున్నట్లు నిర్ధారణ అయినట్లు తెలిపారు.సుమారు నలభై లక్షల విలువైన అట్టి స్థలాన్ని ప్రభుత్వం విచారణ చేపట్టి స్థలాన్ని కబ్జ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరానికి దాతల సహకారం

సూర్య రుద్రంగి



రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పీటీ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాడిశెట్టి అభిలాష్ సోమవారం రాగి జావా, 200 కోడిగుడ్లు అందజేశారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ యువత ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. వాలీబాల్ శిక్షణ శిబిరంను యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి శిక్షణ శిబిరానికి సహకరిస్తున్న దాతలకు పీటీ దేవయ్య,క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు తుమ్మనపల్లి మోహన్, కర్ణవత్తుల చందు, మంచె రాజేశం దేశవేణి శ్రీనివాస్, దయ్యాల శ్రీను, అరెపెల్లి రవి, గడ్డం హరీష్, కాదాసు రవి, అల్లాడి గిరి, ధర్మపురి శ్రీను,కాదాసు అరుణ్లతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో శక్తి మార్చ్

- ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

సూర్య సిరిసిల్ల టౌన్



అఖిలభారత నేషనల్ స్టూడెంట్ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్లలో శక్తి మార్చ్ కార్యక్రమం చేపట్టారు.విద్యార్థులు భారీగా తరలివచ్చి ఇట్టి ర్యాలీలో పాల్గొన్నారు.అఖిలభారత ఎన్ఎస్ యుఐ పిలుపుమేరకు సోమవారం సిరిసిల్ల జిల్లా ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు శక్తి మార్చ్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టారు. ఇందిరా గాంధీ చిత్రపటాలను చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకోవడానికి నిరసిస్తూ మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రిషిత్ రావు మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పాకిస్తాన్తో పోరాడి పాకిస్తాన్ ఆర్మీ ఇండియా కాళ్ళ వద్దకు వచ్చేలా చేశారని గుర్తు చేశారు.అమెరికా మధ్యవర్తిత్వం వహించి యుద్ధం ఆపాలని చెప్పినప్పటికీ ఇందిరాగాంధీ ఎవరికి తగ్గకుండా యుద్ధం కొనసాగించాలని అన్నారు. ప్రస్తుత మోదీ రాజకీయ లబ్ది కోసం పాకిస్తాన్తో యుద్ధం చేస్తూ వారికి అనుకూలంగా ఉన్నప్పుడు యుద్ధాన్ని ముగిస్తున్నారని అన్నారు. ఇందిరా గాంధీ అడుగుజాడల్లో నేటి యువత ముందుండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు పవన్, సాయి ప్రసాద్, దామోదర్, భాను, సంగీతం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మొరం దందా.. అనుమతులు లేకుండా తవ్వకాలు..

## - ఎమ్మెల్యే సంజయ్ కలెక్టర్ కు పిర్యాదు..

సూర్య మెట్‌పల్లి:-

అక్రమ మొరం దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. కొందరు అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొట్టి ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు సాగిస్తుండడంతో లక్షల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. మెట్‌పల్లి మున్సిపాలిటీలోని శివారులో డంపింగ్ యార్డ్ కు కూతవేటు దూరంలో, ఇబ్రహీంపట్నం మండలం మేడిపల్లి శివారులో ఉన్న గుట్టను, కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండానే కరిగిస్తున్నారు. గుట్టను పందికొక్కుల తోడేస్తున్నారు. నిఘా బెట్టి చర్యలు చేపడుతున్నామని రెవెన్యూ అధికారులు చెబుతున్నా.. ఈ అక్రమ దందా వ్యాపారంలో పాత్ర ఉన్న బడా రాజకీయ నాయకుల మొరం మట్టి తరలింపు ట్రాక్టర్లను పట్టుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### - ఏం జరుగుతోంది:

రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోగా, ఎక్కడపడితే అక్కడ వెంచర్లు వెలిశాయి. మెట్‌పల్లి పట్టణ, పరిసర గ్రామాల్లో వెలసిన వెంచర్లకు, గృహ నిర్మాణాలకు మొరం అవసరం కావడంతో ఈ గుట్టల పై అక్రమ వ్యాపారుల కన్ను పడింది.



మెట్‌పల్లి, మేడిపల్లి శివారులో ఉన్న గుట్ట లు సుమారు ఐదెకరాల ప్రభుత్వ స్థలంలో విస్తరించి ఉన్నాయి. గుట్టలను తోడేస్తూ మొరం తవ్వకాలు చేస్తుండటంతో రాబోయే రోజుల్లో గుట్టలు కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతోంది. అక్రమ వ్యాపారులు జేసీబీ యంత్రాలతో రాత్రి వేళల్లో గుట్టల మొరం మట్టిని తోడేస్తూ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా వెంచర్ లకు, గృహ నిర్మాణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ లోడ్ మొరం మట్టికి రూ.800 నుంచి రూ.850 వరకు, దూరం ఎక్కువైతే అదనంగా మరో రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసుకుంటున్నారు. టిప్పర్ లోడ్ మొరానికి రూ 2వేల నుంచి రూ. 3 వేలు తీసుకుంటూ లక్ష రూపాయల్లో అక్రమార్జన చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలు గా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గుట్టలని తోడేస్తున్న వారిలో కొందరు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. రెవెన్యూ అధికారులు అక్రమ మొరం మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుంటున్నా.. అందులో అక్రమ వ్యాపారం చేస్తున్న రాజకీయ నాయకులు కాకుండా మామూలు వ్యక్తులు పట్టుపడుతుండటం గమనార్హం.

### - నిబంధనలు బేఖాతరు..

ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో మొరం,మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మండల రెవెన్యూ, భూగర్భ గనుల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ మేరకు వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి



తవ్వకాలు చేపట్టాలి. ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఈ అక్రమ మొరం దందా పై సోషల్ మీడియా లో పోస్ట్ లు వైరల్ గా మారాయి.

### - మొరం తవ్వకాలపై కలెక్టర్ కు ఎమ్మెల్యే పిర్యాదు..

అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వడం పై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. రాత్రి పగలు అని తేడా లేకుండా కొందరు అక్రమార్కులు గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తూ ప్రకృతిని నాశనం చేస్తున్నారని అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరినట్లు తెలిపారు.



# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిదాం....

## - భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్

సూర్య వీర్నపల్లి

వీర్నపల్లి మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతంగ పోరాట యోధులు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ అన్నారు సోమవారం మండల కేంద్రములో సిపిఎం జెండా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని కొనియాడారు సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టికూడా చిన్ననాటి నుంచి అంటరానితనం కులవివక్ష అసమాతలను సహించేవారు కాదన్నారు కుల వ్యవస్థను



మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్నా గొప్ప సామాజిక స్పహ కలిగిన మంచి నాయకులు అన్నారు పార్లమెంటుకు సైకిలు మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు,అప్పటి ప్రధాని సుందరయ్యకు సైకిల్ పెట్టుకోవడం కోసం పార్లమెంటులో ఒక పార్కింగ్ కూడా ఏర్పాటు చేశారు. వందల ఎకరాల భూములను పేదల ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ,తనకు పిల్లలు పుడితే డబ్బులు సంపాదించాలి బంగ్లాలు సంపాదించాలి ఆస్తులు సంపాదించాలని తనలో స్వార్థం ఏర్పడుతుందని ఒకే ఒక ఆలోచనతో తన భార్యకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించిన, మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అలాంటి వ్యక్తి నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమలో సిపిఎం నాయకులు నరేందర్,రాజేలయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యకులు మనోజ్ , సిపిఎం నాయకులు రమేష్ ,ప్రవీణ్,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ ఎస్ఐ భార్గవ్ పై కేసు నమోదు చేయాలని ఏసిపి కి ఫిర్యాదు

సూర్య, హుజురాబాద్

సైదాపూర్ ట్రైనీ ఎస్ఐ భార్గవ్ చర్యలపై విచారణ జరిపి ఆతని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని కోరుతూ హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ కి దళిత నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత యువకుడు బత్తుల మహేందర్ పై ట్రైని ఎస్ఐ భార్గవ్ దాడి చేసి గాయపరచడమే కాకుండా దూషించాడని అన్నారు. సంఘటన పూర్వపరాలను విచారణ చేసి అతనిపై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారపల్లి శ్రీనివాస్, మహాజన



సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల సాగర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు సహకరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

సూర్య జగిత్యాల ప్రతినిధి



ఈ నెల 22 నుండి 28 వరకు జరుగనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. ఇంటర్ నోడల్ అధికారి నారాయణ అభ్యర్థన మేరకు సోమవారం తన కార్యాలయంలో అధికారులతో సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ ప్రసారం చేయాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో అనారోగ్యానికి గురైతే వారికి చికిత్స అందించాలన్నారు. ఫైర్ సిబ్బంది ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా బస్సులను నడపాలని ఆదేశించారు.

# నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

సూర్య - పెద్దపల్లి రూరల్



మండలం లోని రాగనేడు గ్రామంలోని స్వయంభు వెలసిన నాగలింగేశ్వర స్వామి ఆలయంలో రెండవ వార్షికోత్సవ వేడుకలు మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత రెండేళ్ల క్రితం ప్రతిష్ట మహోత్సవం జరిగిందని, గుడి ఆలయ నిర్మాణానికి రాగినేడు ప్రజలతోపాటు భూదాతలు భూమయ్య సహకరించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాళం చేసి ఇంట్లో చోరీ...

సూర్య కోరుట్ల ప్రతినిధి



కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట గ్రామంలోని పోస్టాఫీసు ప్రాంతంలో సింగి నరేష్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దుండగులు చోరీకి పాల్పడ్డారు.బాధితుల వివరాలు ప్రకారం గత శుక్రవారం బంధువుల పెళ్లి ఉండడంతో మంచిర్యాలకు వెళ్లారు వివాహం వేడుకలు ముగించుకొని సోమవారం ఇంటికి రాగా తాళం పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న సుమారు అయిదు తులాల బంగారం, 15 తులాల వెండి ఏడువేల నగదు అపహరించుకుపోయినట్లు బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు బాధితుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కంచర్ల పంచాయతీ సెక్రెటరీ సస్పెండ్...

సూర్య వీర్నపల్లి

వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామ పంచాయతీ సెక్రెటరీని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. గ్రామంలో పారిశుధ్యం లోపించి చెత్తాచెదారం పేరుకుపోయి జ్వరాలు వ్యాపించాయి. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా వైద్య అధికారిణి రజిత, అధికారులు గ్రామాన్ని సందర్శించారు. కార్యదర్శి ముక్తార్ హమీద్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# హుజురాబాద్ ఏసిపి గా వి .మాధవి

సూర్య, హుజురాబాద్.




హుజురాబాద్ ఏసిపిగా కరీంనగర్ సిసిఆర్బి లో ఎసిపిగా పనిచేస్తున్న వి .మాధవి ని ప్రభుత్వం బదిలీ చేసింది. ఇంతకాలం హుజురాబాద్ ఏసీపీగా పని చేసిన సిహెచ్ శ్రీనివాస్‌జిని హైదరాబాదు డిజిపి వద్ద అటాచ్ గా పంపించారు. కాగా మాధవి హుజురాబాద్ సిఐ గా పని చేసి మంచి అధికారినిగా పేరు సంపాదించుకుంది.

# ఆకట్టుకున్న అ'పూర్వ' సమ్మేళనం

**సూర్య చందుర్తి**



వారంతా 20ఏండ్ల క్రితం కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం వృత్తి, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలు తదితర కారణాల వల్ల ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. అయినప్పటికీ మళ్ళీ అందరం ఒక్క దగ్గర కలసి ఆనాటి మధుర జ్ఞాపకాలను, అపూర్వ ఘట్టాలను గుర్తు చేసుకోవాలనుకొన్నారు. అనుకున్నట్లే ఆదివారం అందరూ ఒక్క చోటికీ చేరారు. ఆనాటి మధుర స్మృతులను, తరగతి గదుల్లో చేసిన అల్లర్లను, గురువులు నేర్పిన విద్యను, వారి త్యాగాలను గుర్తు చేసుకుని ఓ వైపు సంతోషాన్ని మరోవైపు భావోద్వేగాలను వ్యక్తం చేస్తూ మళ్ళీ ఒక్కసారిగా వెనకటి రోజుల్లోకి వెళ్ళారు. ఈ అ'పూర్వ' ఆవిష్కరణకు వేదికగా నిలిచింది రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ, మొదటి బ్యాచ్ విద్యార్థులందరూ ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసుకుని 20ఏండ్ల తర్వాత అందరూ ఒక్క దగ్గరికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. అప్పటి పరిస్థితులను నెమరు వేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను పోల్చుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ క్రమంలో తమతో కలిసి చదువుకొని అకాల మరణం పొందిన లింగంపల్లి మహేష్, గుంటి సురేష్ తో పాటు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గెంట్యాల నారాయణ, మాజీ ఎంపీటీసీ చీటి విజయ రావు, ఆనాటి ప్రధా నోపాధ్యాయుడు లక్ష్మారెడ్డిల జ్ఞాప కార్థంగా విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాడు విద్య బుద్ధులు నేర్పి ఈనాడు ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన గురువులతో పాటు పాఠశాల అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన వ్యక్తులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారికి ప్రత్యేక మెమెంటో, పెన్నులను బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్ బాబు, అధ్యాపకులు లక్ష్మయ్య, రజినీ, శ్రీనివాస్, భాస్కర్, మురళీ, సతీష్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం దేవయ్య, మారుపాక లస్మయ్యలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.యం.పి రాజా గంగారాం జగిత్యాల జిల్లా కుతీరని లోటు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



పట్టణానికి చెందిన ఆర్.ఎం.పి రాపల్లి రాజగంగారాం మృతి జగిత్యాల జిల్లాకే తీరని లోటని జిల్లా ఆర్ యం పి, పి యం పి సంఘం అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆకుల నాగరాజులు అన్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన రాపెల్లి రాజగంగారాం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ గంగారం జగిత్యాల జిల్లాలోని, కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల సామాన్య ప్రజలకు సేవలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల పాత తాలూకా గ్రామీణ సంఘాల బలోపేతానికి నిర్విరామ కృషి చేశారని కొనియాడారు. సాధారణ ఆర్ ఎం పి నుండి తన పిల్లలను ఉన్నత వైద్యులుగా తీర్చిదిద్ది, కోరుట్ల లో నాలుగు దశాబ్దాల క్రితం సాధారణ ఆర్ ఎం పి గా తన సుదీర్ఘ ప్రస్థానం నుండి సామాజిక సేవ, ప్రజాసంఘాల్లో కడ వరకు అందెవేసిన చేయిగా వ్యవహరించారన్నారు. రాజగంగారాం అంత్యక్రియలో శ్రీపతి, కొక్కుల శ్రీనివాస్, రామ్మోహన్, అబ్దుల్లా, చంద్రప్రకాష్,అశోక్, నర్సింలు, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, జిల్లాలోని ఆర్.యం.పి పాల్గొన్నారు.

## నర్మాలలో నీటి కట కట...

**- తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామం లో 6,7,8 వార్డులలో మంచినీటి సమస్య తీవ్రం గా ఉందని ఆ కాలని వాసులు సోమవారం నిరసన చేపట్టారు. మహిళలు ఖాళీ బిందెలు బకెట్లతో కాలనీలో నల్లా దగ్గర నిరసన తెలిపారు. 20 రోజుల క్రితం రెండు బోర్లు కాలిపోయయని ఇప్పటి వరకు మరమ్మతులు చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు ఒకటి రెండు బిందె లు మాత్రమే వస్తున్నాయని వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని,బోర్లు రిపేర్లు చేయడానికి డబ్బు లు లేవని చెబుతున్నారని మమ్మల్ని పట్టించుకునే నాథుడే కరువ య్యారని కాలనీవాసులు మండిపడ్డారు. ఇకనైనా స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో బొంగు లక్ష్మి, పిట్ల భారతమ్మ, వడ్ల భారతమ్మ, ధ్యనబోయిన నరసవ్వ, బొంగులత నీలిమ, నాగలక్ష్మి నరసవ్వ,బుధవ్వ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేముల వాడ రూరల్ మండలం పాజుల్ నగర్ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మడేలేశ్వర్ స్వామి విగ్రహ ప్రతి ష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.స్వామి వారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని వేడుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు సహకరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈ నెల 22 నుండి 28 వరకు జరుగనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వ హణకు సంబంధిత అధి కారులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. ఇంటర్ నోడల్ అధికారి నారాయణ అభ్యర్థన మేరకు సోమవారం తన కార్యాలయంలో అధికారు లతో సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ ప్రసారం చేయాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో అనారోగ్యానికి గురైతే వారికి చికిత్స అందించాలన్నారు. ఫైర్ సిబ్బంది ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా బస్సులను నడపాలని ఆదేశించారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**సూర్య పెగడపల్లి**

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు తొలగిస్తుండగా విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

## ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలు సీజ్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామ చెరువులోని నల్ల మట్టిని సోమవారం రాత్రిఅక్రమంగా తరలిస్తున్న లారీలను రామడుగు మండల కేంద్రంలో పట్టుకొని కరీంనగర్ డిటిఓ సీజ్ చేశారు. పట్టుకున్న లారీలు సరైన ఆధార పత్రాలు లేకుండా ఓవర్ లోడుతో వెళుతున్నాయని అన్నారు. ఈ లారీలను పట్టుకొని సీజ్ చేశామని కరీంనగర్ డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి తెలిపారు.

## మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిన న్యాయమూర్తి

**- నార్మల్ డెలివరీతో బిడ్డకు జన్మ**

**సూర్య, వేములవాడ**

వేములవాడ గవర్నమెంట్ హాస్పిటల్లో 2వ సారి నార్మల్ డెలివరీ ద్వారా కుమారుడుకి జన్మనిచ్చిన గౌరవ వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి. మొదటి సారిగా వేములవాడ సివిల్ హిస్పిటల్‌లో కూతురికి నార్మల్ డెలివరీ ద్వారా జన్మనిచ్చింది, మళ్ళీ అదే హాస్పిటల్‌లో 2వ సారి కుమారుడికి జన్మనిచ్చి మహిళా లోకానికి ఆదర్శంగా న్యాయ మూర్తి నిలిచారు. ఈ సందర్భంగా సీనియర్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

## బోయినపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పాశం అనిల్

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా సోమవారం బాధ్యతలు తీసుకున్న పాశం అనిల్. అనంతపల్లి లో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అనిల్ సోమవారం బోయిన పల్లి గ్రామ కార్యదర్శిగా బదిలీ చేసినట్లు తెలిపారు. బాధ్యతలు తీసుకోన్న ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణికి 43 ధరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 43 పిర్యాదులు, వినతులను స్వీకరించినట్టు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. వీటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీ ల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిలుగు విత్తనాల పంపిణీ

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని డీసిఎంఎస్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో సబ్సిడీ ద్వారా వచ్చిన జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు.వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు తీసుకువచ్చి సబ్సిడీపై జీలుగు విత్తనాలు తీసుకోగలరని అధికారులు తెలియజేశారు.

## కొడిమ్యల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రములోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని గోపూజ, పుష్పభిషేకం, భజన కార్యక్రమం,పల్లకి సేవ,హనుమాన్ పెద్ద జయంతినీ పురస్కరించుకొని సామూహిక హనుమన్ చాలీసా పారాయణము ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఇట్టి కార్యక్రమం అర్చకులు నాగరాజు రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దాతలు, భక్తులు, గ్రామ ప్రజలు, హనుమాన్ దీక్ష స్వాములు అధిక



సంఖ్యలో పాల్గొ న్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ నిర్మాణ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు.

## శబరిమాత జీవసామాధి ఆశ్రమాన్ని సందర్శించిన స్వాములు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి మండలం ఎలగందల గ్రామానికి చెందిన హనుమాన్ దీక్ష స్వాములు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా తాడ్వాయి గ్రామంలోని శ్రీ సద్గురు శబరిమాత జీవసామాధి ఆశ్రమాన్ని సందర్శించడం జరిగినది. శ్రీ మాతాజీ ఎల్లవేళలా శ్రీరామ సంకీర్తనలు చేస్తూ సంస్కృతి సాంప్రదాయాల గురించి భక్తులకు బోధన చేసేది. శ్రీ మాతాజీ 2000వ సంవత్సరంలో జీవ సమాధి అయినారు. తదనంతరం అక్కడి భక్తులందరూ కలిసి శ్రీ మాతాజీకి మందిరాన్ని ఏర్పాటు చేసి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గొట్టే ప్రవీణ్, బోనాల విక్రమ్, మాడిశెట్టి అజయ్ కుమార్, గంట అభినయ్, జంగిలి రాజు, గుర్రాల సంతోష్, మిట్టపల్లి శ్రీనివాస్, జిట్ట వేణి, హరీష్ శెట్టి, మధు, నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.